కరీంనగర్ వార్త



ఆదివారం 11, సెప్టెంబర్ 2022 16 పేజీలు


## గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి లక్ష్యం

- బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్



2వ పేజీలో...

# కుండపోత



## మరో మూడు రోజుల పాటు భారీ వర్షాలు

**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త:** కరీంగనర్ ఉమ్మడి జిల్లాను భారీ వర్షాలు కుదిపేస్తున్నాయి. గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో కుంటలు, చెరువులు, ప్రాజెక్ట్‌ల్లోకి భారీ వర్షపు నీరు వచ్చి చేరుతోంది. శుక్రవారం తెల్లవారుజాము నుంచి కురుస్తున్న వర్షానికి జనజీవనం స్థంబించిపోయి, రోడ్లు, లోతట్టు ప్రాంతాలన్ని జలమయ్యాయి. భారీ వర్షాలతో వాగులు, వంకలు, చెరువులు, కుంటలు పొంగి పొర్లుతున్నాయి. ప్రాజెక్ట్‌లు జలకళను సంతరించుకున్నాయి. గత రెండు రోజులుగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా వర్షాలు కురుస్తుండగా మరో మూడు రోజులు కూడ ఇదే పరిస్థితి ఉండే అవకాశం ఉందని వాతవరణ శాఖ తెలిపింది. జగిత్యాల, పెద్దపల్లి, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతవరణ శాఖ తెలిపింది. భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతవరణ శాఖ అధికారులు హెచ్చరికలు జారీ చేయడంతో అధికారులు అప్రమత్తమయ్యారు.

2 లో..

### పోలీసుల చేతిలో ఆర్ఎఫ్‌సిఎల్

## దందాల కీలక సమాచారం?

- విచారణలో నోరు విప్పిన ఆ నలుగురు - రాజకీయ వర్గాలలో ప్రకంపనలు



**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సిఎల్) బాధితుల కీలక సమాచారం పోలీసులకు లభించినట్లు తెలిసింది. ఈ అక్రమ వసూళ్ల దందాలో ప్రధాన పాత్ర కలిగిన ఆ నలుగురిని పోలీసులు విచారించడం వల్ల అనేక ఆసక్తికరమైన విషయాలు బయట పడనున్నాయి. రామగుండం నియోజక వర్గంలోని ప్రముఖ ప్రజాప్రతినిధులు, ప్రముఖ నాయకులు ఏమి జరుగనుందని అత్యంత ఆసక్తికరంగా చూస్తున్నారు. ఈ విచారణలో భాగంగా ఈ నలుగురు నిందితుల సెల్‌ఫోన్‌లను తీసుకొని కాల్ లిస్ట్ సేకరించి కూపీ లాగుతున్నట్లుగా సమాచారం. ఈ కాల్ లిస్ట్ ద్వారానే వారి సంభాషణలు బయట పడే అవకాశాలున్నాయి.

2వపేజీలో...

### పోషకాహార లోపంతో బాధపడుతున్న

## పిల్లలకు మిల్లెట్ ఫుడ్

### జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



2వపేజీలో...

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** పోషకాహార లోపంతో భాదపడుతున్న పిల్లలకు మిల్లెట్ ఫుడ్ అందజేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. రాజీవ్‌నగర్ అంగన్‌వాడి కేంద్రంలో మిల్లెట్ ఫుడ్ పెస్టివల్‌ను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ప్రారంభించారు.

### చదువుతోపాటు క్రీడల్లోనూ

- మంత్రి గంగుల కమలాకర్

## తెలంగాణ ప్రగతిని సాధించింది



16వ పేజీలో...

# పోలీసుల చేతిలో ఆర్ఎఫ్‌సిఎల్ దందాల కీలక సమాచారం?

మొదటి పేజీ తరువాయి

వీరిని విచారించే సమయంలో ఒకరిని ఎన్టీపీసీ పోలీస్ స్టేషన్‌కు, మరొకరిని టూటౌన్‌కు, మరొకరిని కమాన్‌పూర్‌లో ఇలా వేర్వేరుగా అదుపులోకి తీసుకొని సీనియర్ అధికారులు విచారించినట్లు ప్రశ్నల ద్వారా వారి నుంచి సమాధానం రాబట్టినట్లు తెలుస్తుంది. ఆర్ఎఫ్‌సిఎల్ బాధితుడి ఆత్మహత్య కేసుతో ఎన్ని చీకటి విషయాలను భయటపడనున్నాయని రాజకీయ వర్గాలలో ప్రకంపనలు లేచాయి. బాధితులు 360 మంది నుంచి 70 నుంచి 80 మంది మీడియేటరు ఉన్నట్లుగా ఇప్పటికీ గుర్తించారు. ఈ నెల 70 నుంచి 80 మంది అనేక రకాల వ్యక్తులు ఉన్నారని, అందులో కేవలం రాజకీయ నాయకులు మాత్రమే కాకుండా ఇంకా అలాంటి ప్రముఖులు ఉన్నట్లు కూడా వార్తలు రావడం గమనార్హం. ఆర్ఎఫ్‌సిఎల్ బాధితుడు ముంజ హరీష్ అనే యువకుడు గత నెల 26వ తేదీన కమాన్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని లేఖ ఆధారంగా ఆయన మృతికి కారకులైన చెలుకలపల్లి సతీష్, గోపగాని మోహన్ గౌడ్, గుండు రాజు, బొమ్మగాని తిరుపతి గౌడ్‌లను అరెస్ట్ చేసి కోర్టుకు రిమాండ్ చేశారు. ఆ తరువాత కేసు దర్యాప్తు కోసం కరీంనగర్ జైలులో ఉన్న ఆ నలుగురు ఖైదీలను విచారణ కోసం న్యాయమూర్తుల అనుమతి పొందిన కమాన్‌పూర్ పోలీసులుఈ నెల 5వ తేదీ నుంచి నాలుగు రోజుల పాటు ఆ కేసుకు సంబంధించి విచారించారు. ఈ క్రమంలో పోలీసులకు కొంత కీలకమైన సమాచారం తెలిసినట్లు తెలిసింది. ఆర్ఎఫ్‌సిఎల్ బాధితుడు ముంజ హరీష్ ఆత్మహత్య చేసుకున్న దరిమిలా ఈ ప్రాంతంలో ఆర్ఎఫ్‌సిఎల్ వందలాది మంది బాధితులు సైతం ఆ నలుగురిపై ఏమి కేసులు నమోదు అయ్యాయి.. వారి పట్ల పోలీసులు ఎలా వ్యవహరిస్తున్నారు.. అనే అంశాలను బాధితులు ఆసక్తిగా పరిశీలిస్తున్నారు. ఈ నేపథ్యంలో పోలీసులు కూడా అనేక కోణాల నుంచి ఆ నలుగురు నిందితులను విచారించినట్లు తెలుస్తోంది. ఆర్ఎఫ్‌సిఎల్ బాధితుల సమస్య హాట్ టాపిక్‌గా ఉన్నందు వల్ల పోలీసులు పూర్తి స్థాయిలో విచారణ చేసినట్లు తెలుస్తోంది. ఎవరూ ఊహించని కీలక సమస్యలు, రహస్య సమాచారం పోలీసులు లాగినట్లు సమాచారం. ప్రస్తుతం రిమాండ్‌లో ఉన్న ఆ నలుగురు వ్యక్తులు ఏమి మాట్లాడారు. ఏ విషయాలు పోలీసుల దగ్గర ప్రస్తావించారు. అనేక అంశాలను ఇక్కడి రాజకీయ నాయకులు జాగ్రత్తగా పరిశీలిస్తున్నారు. ఆర్ఎఫ్‌సిఎల్ ఉద్యోగాల కోసం జరిగిన అక్రమ వసూళ్ల దందాలో అనేక మంది రాజకీయ పార్టీల నాయకులు ఉన్నందు వలన ఇక్కడి రాజకీయ నాయకుల కంటికి నిద్ర కూడా లేకుండా తెగ టెన్షన్ పడుతున్నట్లు తెలుస్తోంది. ఈ ఉద్యోగా దందాలో ఊహించని విధంగా ఒక వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడటంతో సమస్య జటిలమైనట్లు భావిస్తున్నారు మొత్తం మీద ఆర్ఎఫ్‌సిఎల్ ఉద్యోగాల దందాలో సూత్రదారులెవరూ ? పాత్రదారులెవరూ ? ఈ కేసులో అత్యంత ముఖ్యమైన వ్యక్తులు పోలీసుల అదుపులో ఉండి వారు అడిగిన సమాచారం తెలుసుకునే అవకాశం లభించడం కూడా ఒక అనూహ్యమైన పరిణామంగా పరిశీలకులు భావిస్తున్నారు.

# కుండపోత

మొదటి పేజీ తరువాయి

ఈ ఏడాది కరీంనగర్, జగిత్యాల, జిల్లాలో 60 శాతం అదనపు వర్షపాతం నమోదు కాగా అలాగే పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల జిల్లాలో 20 నుంచి 59 శాతం అదనపు వర్షపాతం నమోదైంది. జిల్లాలో రెండు రోజుల నుంచి ఎడతెరిపి లేకుండ వర్షం కురుస్తుంది. దీంతో పలు ప్రాంతాల్లో రోడ్లపై మోకాళ్ల లోతు నీల్లు నిలిచాయి. లోతట్టు ప్రాంతాల్లో వర్షం నీరు వచ్చి చేరుతోంది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పలు ప్రాంతాల్లో పంటలు దెబ్బతిన్నాయి. కరీంనగర్ నగరంలో వర్షం నీరు రోడ్లపై భారీగా వర్షం నీరు వచ్చి చేరడంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గడిచిన 24 గంటల్లో కరీంనగర్ జిల్లాలోని 13 మండలాల్లో మోస్తారు, ఐదు మండలాల్లో భారీ వర్షపాతం నమోదయింది. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని 11 మండలాల్లో మోస్తారు 2మండలాల్లో భారీ వర్షపాతం నమోదు కాగా జగిత్యాల జిల్లాలో 8 మండలాల్లో మోస్తారు, 7 మండలాల్లో భారీ మరో 3 మండలాల్లో అతి భారీ వర్షపాతం నమోదైంది. పెద్దపల్లిల జిలా ్లలో 10 మండలాల్లో మోస్తారు, 4 మండలాల్లో బారీ వర్షపాతం నమోదైనట్లు వాతవరణ శాఖ అధికారులు తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో కొద్దిపాటి వర్షానికి ప్రధాన రహదారులు దెబ్బతింటున్నాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కరీంనగర్ నగరంలో ప్రధాన ఒడ్లు కొద్దిపాటి వర్షానికి చెరువులను తలపిస్తున్నాయి. నగర ప్రజలకు చినుకు పడితే రోడ్లు అన్ని జలమయం అవుతుండడం చూసి వాపోతున్నారు. రాంనగర్, జ్యోతినగర్, కలెక్టరేట్ రోడ్లు పలు ప్రధాన రహదారులు కొద్దిపాటి వర్షానికే నదులను తలపిస్తున్నాయి.

# గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి లక్ష్యం

మొదటి పేజీ తరువాయి

**- బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్**

**శంకరపట్నం, ప్రభాత వార్త:** గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి లక్ష్యంగా, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసమే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోదీ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి నిధులు విడుదల చేస్తుంటే తెలంగాణ సిఎం కేసీఆర్ ఇష్టానుసారంగా దారి మళ్ళిస్తూ పేద ప్రజానికాన్ని అతలాకుతలం చేస్తున్నడని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, ఎంపి బండి సంజయ్ కుమార్ ఆరోపించారు. శనివారం శంకరపట్నం మండలంలోని కేశవపట్నం గ్రామ పంచాయితీ పరిధీలోని పాపయ్యపల్లి, లింగాపూర్ గ్రామంలో సిసి రోడ్లను సంజయ్ కుమార్ ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద పార్టీ మండల అధ్యక్షులు చల్ల ఐలయ్య ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం ఆయన లింగాపూర్‌లో ఆయన మాట్లాడుతూ... కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రధాన నరేంద్ర మోదీ దేశం అన్ని ప్రగతి పథంలో ముందుకు తీసుకుపోతున్నాడని, రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్రం నిధులను విడుదల చేస్తే సిఎం కేసీఆర్ నిధులను ఇష్టానుసారంగా ఖర్చు పెడుతున్నారని ఆరోపించారు. బిజెపి ప్రభుత్వ హయంలోనే భారతదేశం ప్రపంచ దేశాలలో అభివృద్ధి పథంలో ముందకు సాగుతుందని పేర్కొన్నారు. పేద, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి కేంద్రప్రభుత్వం నిధుల విడుదల చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, మండల అధ్యక్షులు చల్ల ఐలయ్య, మానకొండూర్ నియోజకవర్గం ఇంచార్జ్ గడ్డం నాగరాజు, ఎంపిటిసిలు ఏనుగుల అనిల్, అంతం లతా రాజిరెడ్డి, పార్టీ ఉపాధ్యక్షులు మాడ వెంకట రెడ్డి, అధికార ప్రతినిధి అలివేలి సమ్మిరెడ్డి, బిజెపి పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## తాడికల్‌లో కైలాస రథాన్ని ప్రారంభించిన సర్పంచ్

శంకరపట్నం, ప్రభాత వార్త:

శంకరపట్నం మండలం తాడికల్ గ్రామంలో శనివారం కైలాస రథం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కీసర సుజాత సంపత్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలలో భాగంగా నిధుల నుంచి కొనుగోలు చేసిన కైలాస రథాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## పోషకాహార లోపంతో బాధపడుతున్న

# పిల్లలకు మిల్లెట్ ఫుడ్

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే సివియర్,మోడరేట్ పోషకాహార లోపంతో బాధపడుతున్న పిల్లల వివరాలను విడుదల చేసింది.జిల్లాలో 700 మంది పిల్లలు తీవ్ర పోషకాహార రూపంతో మరో 200 మంది పిల్లల అతి తీవ్ర పోషకాహార లోపంతో బాధపడుతున్నట్లు తెలిపింది.ప్రతి రెండ శనివారం అంగన్‌వాడి కేంద్రలలో ఫుడ్ పెస్టివల్ ద్వారా చిరు ధాన్యాల ప్రాధాన్యతపై ప్రజలకు అవగాహన చైతన్యం కలుగుతుందన్నారు. రాగిపిండి, నెయ్యి,బెల్లంతో కూడిన ఒక్కో లడ్డులను అందజేస్తామని తెలిపారు.ఒక్క ఉద్యమ రుపంలో మున్సిపాలిటి అన్ని వార్డులు గ్రామ పంచాయితిలలో అంగన్వాడి కేంద్రాలలో మిల్లెట్ ఫుడ్ పెస్టివల్ నిర్వహిస్తున్నామని కలెక్టర్ తెలపారు. జిల్లాలో 587 అంగన్‌వాడి కేంద్రాలలో నమోదైన 36 వేల మంది పిల్లలందరికి మిల్లెట్ కూడిన బలవర్ధక పోషక అహారం అందించే కార్యక్రమం జిల్లాలో అంగన్‌వాడి కేంద్రాలలో పండుగ వాతవరణంలో ప్రారంభం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మిరాజం,మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, కమిషనర్ సమ్మయ్య, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పామ్ ఆయిల్ తోటలను సందర్శించిన కోర్కల్ రైతులు

**వీణవంక, ప్రభాత వార్త:** వీణవంక మండలం కోర్కల్ గ్రామానికి చెందిన రైతులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అశ్వరావు పేటలోని పామ్ ఆయిల్ తోటలను సందర్శించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి రైతులైన కర్ర గంగా రెడ్డి, కర్ర దేవేందర్ రెడ్డి, సతీష్ రెడ్డి, రమణా రెడ్డి, మాడ సమ్మిరెడ్డిలకు పామ్ ఆయిల్ సాగు పద్దతులు, ఎరువుల వాడకం, దిగుబడితో పాటు ఏ సంవత్సరం ఏ నెలలో అధికంగా వస్తుందని, అంతేకాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీ విత్తనాలతో పాటు బిందు సేద్యం పరికరాలు అందించడం మార్కెట్ తరలింపుపై అవగాహన కల్పించారు.



## ఘనంగా చాకలి ఐలమ్మ 37వ వర్ధంతి వేడుకలు

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట పట్టణంలో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చాకలి ఐలమ్మ 37వ వర్ధంతి సందర్భంగా మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు దేశిని కోటి, రజక సంఘం అధ్యక్షులు వరగంటి సదానందం, రాచమల్ల రవి, బూరుగుపల్లి రాము, పసునూటి మల్లిఖార్జున్ పాల్గొన్నారు.

## ముస్తాబాద్ పట్టణ మున్నూరుకాపు సంఘం-I అధ్యక్షుడి ఎన్నిక

ముస్తాబాద్, ప్రభాతవార్త :



ముస్తాబాద్ పట్టణంలోని మున్నూరుకాపు సంఘం-1 అధ్యక్షులుగా శీలం సుధాకర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకొని నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ అధ్యక్షుడిగా సంఘంకు సేవచేసే అవకాశం కల్పించినందుకు సంఘం సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. అందరి సహకారంతో సంఘం అభివృద్ధి కొరకు తనవంతు కృషిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం జిల్లా మాజీ కోఆర్డినేటర్ శీలం స్వామి, సంఘం మాజీ అధ్యక్షుడు మెంగని తిరుపతి, మెంగని మహేందర్, బండి ప్రశాంత్, సుతారి నారాయణ, వరద తిరుపతి, మెంగని మల్లయ్య, వరద బాలయ్య, వరద రాజు, శీలం ఎల్లయ్య, మెంగని బాలయ్య, మెంగని వేణు, మెంగని శ్రీనివాస్, వరద దినేష్, మెంగని తిరుపతి, గాండ్ల రవి, శీలం సాయి, చిన్న రాజయ్య, శీలం వెంకటేష్, రంగ రత్నం, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## తంగళపల్లిలో ఘనంగా చాకలి ఐలమ్మ 37 వర్ధంతి

**తంగళపల్లి, ప్రభాతవార్త :** తంగళపల్లి మండల కేంద్రంలో ఉపసర్పంచ్ పెద్దూరు తిరుపతి ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలను పురస్కరించుకుని ఆమె విగ్రహానికి ప్రజాప్రతినిధులు, నేతలు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమికోసం, భుక్తికోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను పోరాటస్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పు కణిక ఐలమ్మ అని పేర్కొన్నారు. యువత ఐలమ్మ ఆశయ సాధనకు కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న, మాజీ సర్పంచ్ అంకారపు రవీందర్, సామాజిక సేవకర్త బుస్స వేణు, ఫ్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, కందుకూరి రామాగౌడ్, నేరెళ్ల నర్సింగం, నులుగొండ శ్రీనివాస్, బండి జగన్, హమీద్, కరుణాకర్, రమేష్, అనిల్‌గౌడ్, రవీందర్, మల్లికార్జున్, రాజు, అబుకర్, రజక సంఘం నాయకులు తదితరులు ఉన్నారు.



# పేదలు ఆత్మగౌరవంతో బ్రతుకడానికే డబుల్‌బెడ్రూం ఇండ్లు

## : ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

రాయికల్, ప్రభాతవార్త

రాష్ట్రంలోని నిరుపేదలంతా ఆత్మగౌరవంగా బ్రతుకడానికే ముఖ్యమంత్రి కేసీఆర్ డబుల్‌బెడ్ రూం ఇండ్లు కట్టిస్తున్నారని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు. మండలంలోని కట్కా పూర్ గ్రామంలో రూ. కోటి రూపాయాల నిధులతో నిర్మించ 20డబుల్ బెడ్ ఇండ్లను, పల్లె ప్రకృతి వనాన్ని ఎమ్మెల్యే శనివారం ప్రారంబించారు. ద్యావన్‌పల్లి, కట్కాపూర్, కైరిగూడెం గ్రామాల్లో నూతనంగా మంజూరైన ఆసరా పెన్షన్ కార్డులను, సీయం సహాయనిధి, కళ్యాణలక్ష్మీ చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డబుల్‌బెడ్‌లు ప్రారంభం



కావడానికి కొంత ఆలస్యమైనా పేదలకు లబ్దిపొందే గొప్ప పథకమన్నారు. ఎలాంటి పైరవీలకు తావు లేకుండా నిజమైన అర్హులకు డబుల్‌బెడ్ రూం ఇండ్లు కేటాయిస్తామని, త్వరలోనే ఇళ్లు లేని భూమి ఉన్న పేదలకు రూ. 3లక్షలు పథకం అమలు అవుతుందన్నారు. దేశం మొత్తంలో 16రాష్ట్రాల్లో బీడీలు చేస్తే పెన్షన్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమన్నారు. పెన్షన్‌లు రానివారు అధైర్యపడద్దని, అర్హులందరికీ పెన్షన్లు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సంధ్యారాణి సురేందర్ నాయక్, జడ్పీటీసీ అశ్విని జాదవ్, సర్పంచ్‌లు యమున రవీందర్, ముద్దసాయి రాజమౌళి, చంద్రకళ మల్లేష్, ఎంపీటీసీ పద్మ సుధాకర్‌రెడ్డి, ఉప సర్పంచ్‌లు బిక్కు నాయక్, రాగం లక్ష్మీ, నాయకులు ఆంజనేయులు, అభికృష్ణ, శ్రీనివాస్‌గౌడ్, దొంతి నాగరాజు, రాజేందర్, తిరుపతి, మల్లేశం, మోహన్, ధర్మరాజు, గంగాధర్, రాజ్‌కుమార్, రంజిత్‌లు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంపీపీ నారాయణ జన్మదిన వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త



కోరుట్ల మండల ప్రజా పరిషత్ చైర్మెన్, సీనియర్ టీఆర్ఎస్ నాయకులు తోట నారాయణ జన్మదిన వేడుకలను పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కారాృలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జన్మదిన కేక్‌ను కట్ చేసి పంపిణీ చేశారు. అనంతరం టీఆర్ఎస్ జిల్లా రైతు సమితి అధ్యక్షుడు చీటి వెంకట్రావ్, మండలాధ్యక్షుడు దారిశెట్టి రాజేష్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ గుగ్గిళ్ల సురేష్‌గౌడ్, సర్పంచ్ భాస్కర్‌రెడ్డి, అంజయ్య, నర్సయ్య, రాజరెడ్డి, బీమారెడ్డి, మల్లయ్య, రాధసందయ్య, నర్సురాజనర్సయ్య, మంగ రాజేందర్, శారధలింగారెడ్డి, ఎంపీటీసీలు సుభాష్‌రెడ్డి, గంగాధర్, కృష్ణారెడ్డి, మాధురిగోపాల్, ఎఎంసీ చైర్మెన్ ఆదిరెడ్డి, నర్సారెడ్డి, డైరెక్టర్లు, యూత్ నాయకులు, గ్రామ శాఖ నాయకులు పాల్గొన్నారు.

## చాకలి అయిలమ్మ స్ఫూర్తిని కొనసాగించాలి

కమాన్‌పూర్, ప్రభాతవార్త.



చాకలి అయిలమ్మ స్పూర్తిని కొనసాగించాలని బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నల్లవెల్లి శంకర్ అన్నారు. చాకలి అయిలమ్మ 37వ వర్ధంతి వేడుకలను స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి అయిలమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం కొట్లాడిన వీరవనిత చాకలి అయిలమ్మని కొనియాడారు. అనంతరం ఆరోగ్య కేంద్రంలో పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల ఎంపిటిసి ఫోరం అధ్యక్షుడు బోనాల వెంకటస్వామి, భాజాపా మండల అధ్యక్షుడు జంగపల్లి అజయ్, ఛత్రపతి శివాజీ వ్యవస్థాపక అధ్యక్షుడు జంగపల్లి శ్రీనివాస్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బోంపల్లి రాజయ్య, నాయకులు రంగు సత్యనారాయణ, మచ్చగిరి రాము, గీస సంపత్, మల్లారపు అరుణ్ కుమార్, జంగపల్లి శ్రీనివాస్, చిన్న, కమ్మగాని అనిల్, గుంజపడుగు సంతోష్, మంథని రఘు, సయ్యద్ ఇక్బాల్, మల్యాల మహేష్, జంగపల్లి శంకర్ తదితరులున్నారు.

## వినాయక మండపాలను దర్శించుకున్న జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణంలోని వివిధ వినాయక మండపాలను మున్సిపల్ చైర్‌పర్సన్ డా.భోగ శ్రావణి ప్రవీణ్ దర్శించుకున్నారు. వెంట కౌన్సిలర్ బొడ్ల జగదీష్, నాయకులు సిరికొండ సింగరావ్,దాసరి ప్రవీణ్, వంశీ, వినాయక మండప నిర్వాహకులు పాల్గొన్నారు.

## ఐలమ్మ ఆశయాలను కొనసాగిస్తాం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు వీరవనిత చాకలి ఐలమ్మ ఆలయాలను కొనసాగిస్తామని సీపీఎం జిల్లా కార్యదర్శి జిల్లా కార్యదర్శి జి.తిరుపతినాయక్ అన్నారు. శనివారం సీఐటీయూ కార్యాలయంలో ఐలమ్మ 39వ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం జరిగిన రైతాంగ పోరాటంలో విసునూరు దొరలకు వ్యతిరేకంగా పోరాటం చేసిందన్నారు. సాయిధరైతంగా పోరాటంలో తన కుటుంబం కూడా చిన్నాబిన్నామైన ఎత్తిన ఎర్రజెండాను వదలలేదన్నారు. సాయిధ రైతాంగ పోరాటాన్ని హిందూ, ముస్లీంల మధ్యయ జరిగిన పోరాటంగా చిత్రీకరింగే ప్రయత్నం చేశారు.

## వకీలుపల్లి గనిని సందర్శించిన జిఎం


యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 2 పరిధిలోని వకీలుపల్లి గనిని జిఎం ఎ.మనోహర్ శనివారం సందర్శించారు. గనిలోకి దిగి పని స్థలాలను పరిశీలించారు. ముందుగా సర్వే మ్యాప్ ద్వారా పని స్థలాలను పరిశీలించి 3 సిమ్ టాప్ నార్త్ సెక్షన్‌లో నడుస్తున్న కంటిన్యూస్ మైనర్ పని స్థలాలను తనిఖీ చేశారు. అక్కడ పని చేస్తున్న ఉద్యోగులతో మాట్లాడి ప్రమాదాలు జరగకుండా రక్షణ సూత్రాలు పాటిస్తూ బొగ్గు ఉత్పత్తి సాధించడానికి కృషి చేయాలని వారు అన్నారు. గత మాసంలో వకీలుపల్లి భూగర్భ గనులలోనే అత్యధిక ఉత్పత్తి సాధించడం జరిగిందని, ఇందుకు కృషి చేసిన ప్రతీ ఒక్క ఉద్యోగికి ఆయన అభినందనలు తెలిపారు. ఇదే స్పూర్తితో పని చేసి రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలని, అందుకు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులకు సూచించారు. ఆయన వెంట ప్రాజెక్ట్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, గని మెనేజర్ రవి కిరణ్, డిప్యూటీ మెనేజర్ ఎం.శ్రీనివాస్, డివైఎస్ఎస్ఓ అప్సర్ పాషా, ప్రాజెక్ట్ ఇంజనీర్ జి.రామక్రిష్ణ, ఫిట్ ఇంజనీర్ కె.జలపతి, సీనియర్ సెక్యూరిటీ అధికారి పివి.రమణ తదితరులున్నారు.

## భారీ వర్షానికి ఇంటిపై పిడుగు

బుగ్గారం,ప్రభాతవార్త :



బుగ్గారం మండల కేంద్రానికి చెందిన అందుగుల పోచవ్వ ఇంటిపై శుక్రవారం రాత్రి 12:00 గంటలకు ఉరుముల మెరుపులతో కురిసిన భారీ వర్షానికి ఇంటిపై పిడుగు పడటం వలన ఇల్లు కొంత భాగం దెబ్బతిన్నదని ఇంటి యజమానురాలు తెలిపారు. ఇంటిపై పిడుగుపడ్డ శబ్దం వినిపించడంతో నేను నా కుమారుడు రాకేష్ భయభ్రాంతులకు గురైనామని పోచవ్వ తెలిపారు.ఇంటిపై పిడుగు పడటంతో చుట్టు ప్రక్కల ప్రజలు కూడా భయభ్రాంతులకు గురైనారు.

## చాకలి ఐలమ్మ స్పూర్తితో బహుజనులు రాజకీయంగా ఎదగాలి

### - జడ్పీచైర్మన్ పుట్ట మధు

మంథని - ప్రభాతవార్త



చాకలి ఐలమ్మస్పూర్తితో బహుజనులు రాజకీయంగా ఎదగాలని జిల్లాపరిషత్తు చైర్మన్ పుట్ట మధు అన్నారు. శనివారం చాకలి ఐలమ్మ 37వ వర్ధంతిని సందర్బంగా ఆయన చాకలి ఐలమ్మవిగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు ఆర్పించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఆనాటి కాలంలోనే పెత్తందారి వ్యవస్తపైన తిరుగుబాటు చేసి వారిని తరిమికొట్టిన వీరనారి ఐలమ్మఅని ఆయన అన్నారు. ఐలమ్మస్పూర్తితో తెలంగాణ మలిదశ ఉద్యమం ఉవ్వెత్తున సాగిందన్నారు. నేటి యువతరం చాకలి ఐలమ్మను స్పూర్తిగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జడ్పీచైర్మన్ జక్కు శ్రీహార్షిణి, మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ, వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్, మండలపార్టీ అధ్యక్షుడు ఏగోలపు శంకర్‌గౌడ్, పట్టణ అధ్యక్షుడు బత్తుల సత్యనారయణ తో పాటు టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ

మంథని - ప్రభాతవార్త



భూమికోసం భుక్తికోసం వెట్టిచాకిరి విముక్తికోసం పోరాటం చేసిన తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మఅని మండల కాంగ్రెస్ అద్యక్షుడు సెగ్గెం రాజేశ్ అన్నారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే కాృంపు కార్యాలయంలో ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు చాకలి ఐలమ్మ 37వ వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్బంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు ఆర్పించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ వెట్టిచాకిరి విముక్తికోసం పెత్తందారి వ్యవస్తను నిర్మూలించటానికి చాకలి ఐలమ్మ చేసి పోరాటం మరువలేనిదన్నారు. ఆమె పోరాటస్పూర్తితో ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిసిసి అధికార ప్రతినిధి ఇనుముల సతీష్, మాజీ సర్పంచ్ ఒడ్నాల శ్రీనివాస్, జంజర్ల శేఖర్, కౌన్సిలర్ పెండ్రు రమసురేశ్‌రెడ్డి , మార్వాక నిహారిక, బిసిసెల్ ఇంఛార్జీ బండారి ప్రసాద్, మాజీ జడ్పీటీసీ మూల సరోజన, నాయకులు కుడుదుల వెంకన్న, దొనగోర్ల శ్రీనివాస్‌యాదవ్, రాజిరెడ్డి , లైశెట్టి రాజు, ఎల్లంకి వంశీ, రవితేజగౌడ్, అక్కపాక సదయ్య, గాజుల నిఖిల్, నాంపల్లి సతీష్, సడవలి,పెరుగు సతీష్, ఇందారపు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

### భాగంగా చింతకుంట చెరువును పరిశీలించిన

## మున్సిపల్ చైర్‌పర్సన్ డా.భోగ శ్రావణి ప్రవీణ్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



వినాయక నిమజ్జనంలో భాగంగా జగిత్యాల పట్టణ చింతకుంట చెరువును శనివారం మున్సిపల్ చైర్‌పర్సన్ డా.భోగ శ్రావణి ప్రవీణ్ పరిశీలించారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలిపినారు.వీరి వెంట కౌన్సిలర్స్ పంబల రాము,చుక్క నవీన్,నాయకులు బలే శంకర్,సిరికొండ సింగరావ్,డిఈ రాజేశ్వర్,ఎఈ శరణ్,అనిల్,ఎస్సై ఎల్లం,కార్యాలయ సిబ్బందిలు ఉన్నారు.

# గొల్లపల్లి మండల కేంద్రంలో ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి

## మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన ధీర వనిత చాకలి ఐలమ్మ సర్పంచ్ ముస్కు నిశాంత్‌రెడ్డి

గొల్లపల్లి,ప్రభాతవార్త :

గొల్లపల్లి మండల కేంద్రంలోని సందర్భంగా గొల్లపల్లి మండల,పట్టణ రజక సంఘం ఆద్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి ఘనంగా నిర్వహించారు.చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు.ఈ సందర్భంగా గొల్లపల్లి సర్పంచ్ ముస్కు నిశాంత్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటిచెప్పి మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన ధీరవనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు.తెలంగాణ సాయుధ పోరాటంలో రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడిన యోధురాలని,ఆధిపత్య పెత్తందారీ విధానాలను



వ్యతి రేకంగా ఆత్మగౌరవ పోరాట రణనినాదం చేసిన ధీశాలి చాకలి ఐలమ్మ అన్ని అన్నారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత గుల్లకోట వాస్తవ్యులు లింగపెల్లి చందును రజక సంఘం మండల ప్రధాన కార్యదర్శి నేరెళ్ల మహేష్ సన్మానించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ముస్కు నిశాంత్‌రెడ్డి,మాజి ఎంపిటిసి పల్లె నల్లగొండం గౌడ్,పట్టణ సంగం అధ్యక్షులు లక్ష్మణ్,కలకోట తిరుపతి,,కట్కూరి తిరుపతి, మతులాపురం రమేష్,సత్తాల భూమయ్య, చెవుల మద్ధి హనుమండ్లు, బొనగిరి మల్లారెడ్డి, జేరిపోతుల కొమురయ్య,చిర్ర దిలీప్,చెవులమద్ది శ్రీనివాస్, చెవులమద్ది గంగాధర్,పుప్పల్ మహి పాల్, గంగాదర నరేష్,చెవులమద్ది గంగాధర్, శాతల శంకరయ్య, కలకోట సత్తయ్య, కట్కూరి రామయ్య, రామడుగు తిరుపతి, నేరెళ్ల మోహన్, ఎనగందుల శ్రీనివాస్, ఒగలపురం నర్సయ్య, సాతల్ల శంకరయ్య,రజక కుల సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## చాకలి ఐలమ్మకు నివాళి అర్పించిన బిసి సంక్షేమ సంఘం నేతలు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ 37వ వర్ధంతి సందర్భంగా జగిత్యాల జిల్లా కేంద్రంలో బిసి సంక్షేమ సంఘం ఆద్వర్యంలో ఆమె విగ్రహానికి పూల మాలలు సమర్పించి ఘన నివాళి అర్పించారు.ఈ సందర్భంగా బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మినారాయణ మాట్లాడుతూ వీరనారి చాకలి ఐలమ్మ సేవలను,ఆమె చేసిన త్యాగాలను గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ జీకూరి శ్రీహరి,యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కొక్కు గంగాధర్,విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు జాజాల రమేష్,పట్టణ ప్రధాన కార్యదర్శి తిరుపురం రాంచందర్,యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అనుమల్ల సంజయ్ సామ్రాట్,బిసి నేతలు గుంటి గంగారాం,గుడిమెట్ల శేఖర్,రజక సంఘం అధ్యక్షులు పెద్దింటి రాజు,జుంబర్తి శంకర్,ఏవైఏఎస్ జిల్లా అధ్యక్షులు కారంగుల వసంత్ రావు,గుమ్ముల అంజయ్య పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని కొలిమికుంట గ్రామంలో చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా సర్పంచ్ తాళ్లపల్లి సుజాత శ్రీనివాస్ గౌడ్, జడ్పీటీసీ మాచర్ల సౌజన్య వినయ్‌కుమార్ ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పు కణిక మన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి తోట కోటేష్, ఉపసర్పంచ్ సత్తు తిరుపతి, తెలంగాణ రాష్ట్ర రజక సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ భుత్కూరి సాయి కిరణ్, 2వ వార్డు మెంబర్ ఆకుల సురేష్, రజక సంఘం అధ్యక్షులు భూత్కురి తిరుపతి, రజక సంఘం జిల్లా కన్వీనర్ తడిగొప్పులశ్రీనివాస్, బి. సాయికుమార్, ఏఎన్ఎం సుమలత, ఆశవర్కర్లు సుజాత తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ కళాజాత ప్రదర్శన

పెగడపల్లి - ప్రభాతవార్త :

వివిధ వర్గాలకు ఆర్టీసీ అందిస్తున్న పథకాలను వివరిస్తూ కళాకారులు



పెగడపల్లి మండల కేంద్రంలో కళాజాత ప్రదర్శన నిర్వహించారు. కరీంనగర్ -2 డిపో మేనేజర్ మల్లయ్య మాట్లాడుతూ ప్రవేటు వాహనాల్లో ప్రయాణించి ప్రమాదాలు కొనితెచ్చుకోరాదని, ట్రేనింగ్ సిబ్బందితో నడిచే ఆర్టీసీలో ప్రయాణించాలని ప్రయాణీకులను కోరారు. మీది మనందిరిది అనే నినాదంతో నడుస్తున్న ఆర్టీసీని రక్షించుకోవలసిన బాధ్యత ఆందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో ఎస్టీఐ అంజయ్య, సిబ్బంది మాధవచారి, లక్ష్మణ్, డీఎస్‌రావు పాల్గొన్నారు.

## వీర్నపల్లి మండలంలో భారీ వర్షం

వీర్నపల్లి, ప్రభాతవార్త:



వీర్నపల్లి మండల వ్యాప్తంగా శనివారం భారీ వర్షం కురిసంది. సుమారు గంటపాటు కురిసిన వానకు రోడ్లన్ని వరదతో కని పించాయి. మండల కేంద్రంలోని పెద్దవాగు ఉప్పొం గడంతో రాకపోకలకు సుమారు నాలుగు గంటలు అంతరాయం కలిగింది. అడవిపదిరవాగు, గర్జనపల్లి మూలవాగు ఉదృతంగా ప్రవహిస్తున్నాయి. జంపన్నచెరువు, ధర్మారంచెరువు, రామలక్ష్మణులకుంట, రాయిని చెరువు, వెంకట్రాయిని చెరువు, పోతరాయిని చెరువులు నిండు కుండలా మారి మత్తడి పారుతున్నాయి.

## దేశానికి కెసిఆర్ నాయకత్వం అవసరం

### - ఎంపిపి చిలుక రవీందర్

చొప్పదండిప్రభాతవార్త:



దేశానికి కెసిఆర్ నాయకత్వం అవసరమని ఎంపిపి చిలుక రవీందర్ అన్నారు. దార్శనికుడు తెలంగాణ అభివృద్ధి ప్రదాత పేదల జీవనప్రమాణాల అభివృద్ధిపై స్పష్టమైన అవగాహన కల్గిన కెసిఆర్ నాయకత్వం ప్రస్తుత పరిస్థితుల్లో దేశానికి ఎంతో అవసరమని ఎంపిపిపి చిలుక రవీందర్‌అన్నారు. శనివారం ఆయన విలేకర్ల సమావేశంలో రైతులు, పేదల పక్షపాతిగా దేశంలో ఎక్కడ లేనటువంటి వినుత్న పథకాలు కెసిఆర్‌కే సాధ్యమని అన్నారు. దేశంలోనే నీటి వనరులు, విద్యుత్ రైల్వే పర్యాటక పర్యావరణ సమస్త రంగాలపై ఆయనకు ఉన్న అవగాహన ఎవరికి లేదని అన్నారు. కెసిఆర్ దేశానికి నాయకత్వం వహిస్తే మన దేశం ఎన్నో ఏళ్లుగా ముద్రపడిన అభివృద్ధి చెందుతున్న దేశం కాకుండా అభివృద్ధిచెందిన దేశంగా మారుతుందని అన్నారు. దేశంలోని ప్రజలందరికి సమాన అవకాశాలు లభించేఆలా పేదలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా విధానాలు ఉంటా యని అన్నారు. కేంద్రంలోని భారతీయ జనతాపార్టీ ప్రభుత్వం విద్వేషపూరిత పాలనతో పాటు కొన్ని రాష్ట్రాలపై వివక్ష పాలన సాగిస్తున్నారని అన్నారు. బిజెపి కాంగ్రెస్ ని ఎదిరించే సత్తా దమ్మున్న నాయకుడు కెసిఆర్ అని ఆయన స్పష్టం చేశారు.

## చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

పెగడపల్లి - ప్రభాతవార్త :



మండలంలోని నామాపూర్ గ్రామంలో శనివారం ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రజక సంఘం ప్రధాన కార్యదర్శి లింగంపెల్లి కరుణాకర్ మాట్లాడుతూ తెలంగాణ కోసం విరోచితంగా పోరాడి శత్రువులను మట్టి కల్పించిన ఘనత ఐలమ్మదే అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ రామాంజనేయ రజక సంఘం సభ్యులు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## వినాయకా సెలవిక

వీర్నపల్లి, ప్రభాతవార్త:



వీర్నపల్లి మండల కేంద్రంతో పాటు రంగంపేట, వన్‌పల్లి, గర్జనపల్లి, కంచర్లలో వినాయక నిమజ్జన వేడుకలు ప్రశాంతంగా ముగిశాయి. తొమ్మిది రోజులు పూజలందు కున్న గణనాథులను ముస్తాబు చేసిన రథాలపై ఉంచి యువకులు నృత్యాలు చేస్తూ ఊరేగింపు నిర్వహించారు. చెరువుల్లో వినాయకులను నిమజ్జనం చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా ఎమ్మార్వో తఫజుల్‌హుస్సేన్, ఎస్సై అపూర్వరెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు ఏర్పాట్లు చేశారు.

## ఐలమ్మకు ఘన నివాళులు

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకుని మండలంలోని ఆత్మనగర్ గ్రామంలో ఐలమ్మ విగ్రహానికి గ్రామ సర్పంచ్ జరుపుల శ్రీనివాస్ రజక సంఘ సభ్యులతో కలిసి శనివారం పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా యువత ఐలమ్మ సాయుధ పోరాటం గురించి స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ విజయ్, రజకుల సంఘ నాయకులు వెంకయ్య, లింబయ్య, గంగారాజం, నరేష్, సురేష్, గణేష్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## కొండస్వామి ఆలయాభివృద్ధికి విరాళం అందజేత


మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



మండలంలోని జగ్గాసాగర్ గ్రామ శివారులోని పురాతనమైన కొండస్వామి ఆలయం అభివృద్ధికి శనివారం భక్తులు విరాళం అందజేశారు. కొండస్వామి ఆలయం అభివృద్ధికి మెట్‌పల్లికి చెందిన కోటగిరి దశరథం, కోటగిరి రఘురాం-శ్రీకర్ణ దంపతులు రూ.10116ల చెక్కును పురోహితుడు చెటూర్ స్వామి, ఆలయాభివృద్ధి కమిటి సభ్యులకు అందజేశారు. శనివారం పౌర్ణమి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా ఆలయాభివృద్ధి కమిటి సభ్యులు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు పుల్ల జగన్‌గౌడ్, ఆలయాభివృద్ధి కమిటి సభ్యులు గడ్డం భూమేశ్వర్, అన్నారపు ముత్తన్న, పల్లికొండ గంగానర్సయ్య, గజగం శేఖర్, భక్తులు పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో దున్నకు గాయాలు

వీర్నపల్లి, ప్రభాతవార్త:



గుర్తు తెలియని వ్యక్తులు అమర్చిన కరెంటు తీగలు తగిలి ఊరికి చెందిన దున్న తీవ్రంగా గాయపడింది. ఈ ఘటన వీర్నపల్లి మండలం కంచర్లలో శనివారం చోటుచేసుకుంది. దారి తప్పి రంగంచెరువు ప్రాంతంలో ఊరికి చెందిన దున్నపోతు దారితప్పింది. ఆ ప్రాంతంలో అమర్చిన విద్యుత్తు తీగలు కాళ్లకు తగిలి తీవ్రంగా గాయపడింది. వన్యప్రాణులను వేటాడేందుకు కరెంటు తీగలను ఏర్పాటు చేసి ఉంటారని గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఏర్పాటు చేసిన వ్యక్తులను గుర్తించి చర్యలు తీసుకోవాలని పోలీసులను గ్రామస్తులు ఆశ్రయించారు.

## పిడుగు పాటుకు గురై 10 ఆవులు మృతి

పాలకుర్తి, ప్రభాతవార్త.



మండలంలోని కుక్కలగుడూర్ గ్రామంలో శుక్రవారం ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం క్రమంలో పిడుగు పాటుకు గురై 10 ఆవులు మృతి చెందాయి. గ్రామానికి చెందిన కందుల ఆగయ్యకు 10 ఆవులున్నాయి. వాటిని ఆగయ్య ఆరు బయట కట్టివేయడంతో శుక్రవారం రాత్రి భారీ వర్షంతోపాటు పిడుగు పడటంతో ఆ 10 ఆవులు పిడుగు పాటుకు గురై మృతి చెందాయి. సుమారు వీటి విలువ 3లక్షల రూపాయలుంటుందని సదరు బాధితుడు బోరున విలపిస్తూ వాపోయాడు. ఒకేసారి పది ఆవులు మృతి చెందడం పట్ల గ్రామంలో అందరూ విస్మయానికి గురయ్యారు. ఆగయ్యను ఎంపిపి అనసూయ రాంరెడ్డి, సర్పంచ్ కోంద్ర చందర్ పరామర్శించి తమ విచారాన్ని వ్యక్తం చేశారు.

## కిష్టంపేటలో అక్రమ ఎరువుల పట్టివేత

### - చర్యలు తీసుకోవడంలో విఫలమైన వ్యవసాయ అధికారులు

చందుర్తి, ప్రభాతవార్త :




చందుర్తి మండలం కిష్టంపేట గ్రామంలో ఎలాంటి అనుమతులు లేకుండా ఎరువులు, క్రిమి సంహారక మందులు విక్రయిస్తున్న సమాచారం మేరకు ఆగస్టు 27వ తేదీన అనుమతుల్లేని ఎరువుల దుకాణాన్ని (ఫర్టిలైజర్‌షాప్) సీజ్ చేశారు. అయితే ఇప్పటి వరకు సదరు వ్యాపారిపై చర్యలు తీసుకోకపోవడంపై అనుమానాలు తలెత్తుతున్నాయి. గ్రామంలో శ్రీనివాస్ అనే వ్యాపారి ఎలాంటి లైసెన్స్ లేకుండా క్రిమిసంహార మందులు, ఎరువులు విక్రయిస్తున్నాడనే సమాచారం మేరకు దుకాణాన్ని సీజ్ చేశారు. అయితే సదరు వ్యాపారి ఎరువులు తమవి కావని దుకాణం వున్నది కూడా తమ ఇల్లు కాదని రాతపూర్వకంగా వివరణ ఇచ్చినట్లు తెలిసింది. గత కొన్ని సంవత్సరాల నుండి యథేచ్ఛగా గ్రామంలో లైసెన్స్ లేకుండా ఫర్టిలైజర్ షాపులు నిర్వహిస్తున్నారని ఇప్పటి వరకు వ్యవసాయ అధికారులు వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. కిష్టంపేట గ్రామంలోనే కాకుండా చందుర్తి మండలంలోని మరికొన్ని గ్రామాల్లో లైసెన్స్ లేని ఫర్టిలైజర్ షాపులు నిర్వహిస్తున్నారని, అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

## ట్యాంక్ బండపై చాకలి ఐలమ్మ విగ్రహం ఏర్పాటుచేయాలి

### రజక యువజన సంఘం ఆధ్వర్యంలో వేడుకలు

చిగురుమామిడి, ప్రభాతవార్త



ధీర వనిత చాకలి ఐలమ్మ 37వ వర్దంతి వేడుకల సందర్భంగా శనివారం రోజున మండల వ్యాప్తంగా వివిధ గ్రామాల్లో చిత్ర పటాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. బొమ్మనపల్లిలో రజక యువజన సంఘం ఆధ్వర్యంలో చట్ల సమ్మయ్య మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట వీరవనిత చాకలి ఐలమ్మ విగ్రహాన్ని హైదరాబాద్ ట్యాంక్ బండపై ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం ఆనాడు ముసునూరు దొరలపై వీరోచిత పోరాటం చేసి పది లక్షల ఎకరాలను పీడిత ప్రజలకు పంచిన ధీర వనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఒక మహిళగా దొర పెత్తనానికి వ్యతిరేకంగా వెట్టి చాకిరిని వ్యతిరేకిస్తూ చేసినటువంటి పోరాటాలు తెలంగాణ రాష్ట్ర చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడతాయని అన్నారు. రజక కులస్థులకు ప్రత్యేక రిజర్వేషన్ సౌకర్యం కూడా కల్పించాలని సమ్మయ్య కోరారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం యువ నాయకులు కొలిపాక అనిల్, చట్ల గణేష్, ఆనంద కిషోర్, శివ, అరవింద్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రెండో రోజు కొనసాగిన గణనాథుల నిమజ్జనం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



జిల్లా కేంద్రంలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గణనాథుల నిమజ్జనం రెండో రోజు కొనసాగింది. మున్సిపల్ అధ్యర్యంలో మానేరు తీరంలో ఏర్పాటు చేసిన నిమజ్జనం పాండ్‌లో భారి గణనాథులు నిమజ్జనం రెండో రోజు కొనసాగుతుంది. మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, ఎమ్మార్వో విజయ్‌కుమార్, పట్టణ సిఐ అనిల్‌కుమార్ నిమజ్జన వేడుకలను పర్యవేక్షించారు.

## రోడ్డు సవరించి డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలి

### - వార్డు సభ్యుల వేడుకోలు


రుద్రంగి, ప్రభాతవార్త :



రుద్రంగి మండల కేంద్రంలో అంతర్గత రోడ్లను సవరించిన అనంతరం డ్రైనేజీ పనులు చేపట్టాలని గ్రామంలోని 5, 6వ వార్డుల సభ్యులు కోరుతున్నారు. రుద్రంగి మండల కేంద్రంలో ఎంపిడివో కారా ్యలయం నుండి పశువుల దవాఖాన వరకు డ్రైనేజీ పనులను గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో శనివారం చేపట్టగా స్థానిక ప్రజలు అడ్డుకున్నారు. ముందుగా రోడ్డును సవరించి అనంతరం డ్రైనేజీ పనులు చేయాలని వారు పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రాన్ని అందజేశారు. ఎంపీడీవో కార్యాలయానికి సమీపంలో గల అంగన్వాడీ కేంద్రం యొక్క ప్రహారీ గోడ గతంలో రోడ్డును ఆక్రమించి నిర్మించారని, ఆక్రమించిన భూమిని వెలికితీసిన అనంతరం డ్రైనేజీ పనులు చేపడితే ప్రజలకు సౌలభ్యంగా ఉంటుందని వారు పేర్కొన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శి తదితరులు మోకా ఎంక్వయిరీ చేసి స్థానిక రోడ్డును వెడల్పు చసేఇన అనంతరం డ్రైనేజీ చేపట్టాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు వెంగళ కొమురయ్యగౌడ్, తోకల రమేష్, గాజ భూమయ్య, తోకల శంకర్, తోకల పెద్ద నర్సయ్య, దావల రవి, నర్సయ్య, రాజనర్సయ్య, రాజం, భాగ్య, లక్ష్మి, సత్తవ్వ, గౌరవ్వ, లక్ష్మి, బుచ్చి రాజు, శరత్ కుమార్, నరేష్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## చిట్యాల ఐలమ్మ 37వ వర్ధంతి ఘనంగా నిర్వహించిన పందిళ్ళ రజకసంఘం

కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త :



పెద్దపల్లి జిల్లా కాల్వశ్రీరాంపూర్ మండలం పందిళ్ళ గ్రామంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి 37వ వర్ధంతిని ఘనంగా నిర్వహించిన పందిళ్ళ రజక సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో ప్రతి ఊరిలో వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహం ఏర్పాటు చేసి మన కులస్థుల ఐకత్యను చాటేవిధంగా మన హక్కుల సాధన దిశగా అడుగులు వేయాలని కోరారు. దేశ చరిత్రలోనే మహోన్నత స్థానం సంపాదించిన వీర వనిత మన తల్లి ఐలమ్మ 37వ వర్ధంతిని ఘనంగా నిర్వహిస్తున్న జిల్లా రజక కులస్థులకు వందనాలు అభివందనాలు తెలుపుతూ మన చిరకాల వాంఛ ఐన ఎస్సీ రిజర్వేషన్ కోసం మూకుమ్మడిగా పోరాటం చేసి సాధించుకునే దిశగా అడుగులు వేయాలని జిల్లా రజక కులస్థులను కోరారు. ఈ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న రజక సోదరీ సోదరీమణులు పైడి పెళ్ళి రాజేశ్వరి, ఓరుగంటి స్వరూప, రజిత, హమాలి రవి, దర్మల సదానందం, దబ్బేట సంపత్, దబ్బేట రామ్మూర్తి, ఓరుగంటి(పెద్ద)హరీష్, శివాజీ, రమేష్, హరీష్, భూమేష్, అజయ్, కార్తీక్, శివ, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారుల ఎదుగుదలకు పౌష్టికాహారం

వీర్నపల్లి, ప్రభాతవార్త:



చిన్నారుల ఎదుగుదలకు మంత్రి కేటీఆర్ సహకారంతో పంపిణీ చేస్తున్న మిల్లెట్ మీల్స కార్యక్రమాన్ని వీర్నపల్లి మండలంలో శనివారం ప్రారంభించారు. అన్ని అంగన్‌వాడీ కేంద్రాల వద్ద స్థానిక సర్పంచులు, అంగన్‌వాడీ టీచర్లు చిన్నారులకు రాగి ముద్దలు పంపిణీ చేశారు. చిరుధాన్యాలతో తయారీ చేసిన ఆహార పదార్థాలను అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ఎడ్ల లక్ష్మిరాజం, దినకర్, నందగిరి లింగం, జగ్మాల్, జోగినపల్లి లత, మల్లేశం, పిట్టల రజిత, భారతి, కరుణ, ఎంపీవో నరేష్, వైస్ ఎంపీపీ హేమ, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు, ఆయాలు, ఆశాకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మేయర్ రవీందర్‌సింగ్‌ను టీఆర్‌ఎస్ పార్టీ నుంచి తొలగించాలి

### -టీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడికి వినతి పత్రం అందజేసిన టీఆర్‌ఎస్ కార్పొరేటర్లు

మానకొండూర్, ప్రభాతవార్త:



కరీంనగర్ మాజీ మేయర్ రవీందర్‌సింగ్, ఆయన కూతురు కార్పొరేటర్ కమల్‌జీత్‌కౌర్, సోహన్‌సింగ్‌ను టీఆర్‌ఎస్ పార్టీలో నుండి తొలగించాలని డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపరాణిహరిశంకర్, టీఆర్‌ఎస్ కార్పొరేటర్లు టీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి రామకృష్ణారావు నివాసం మానకొండూర్‌లో శనివారం సాయంత్రం వినతి పత్రం అందజేశారు. టీఆర్‌ఎస్ పార్టీలో కొనసాగుతూ మాజీ మేయర్ రవీందర్‌సింగ్, కమల్‌జీత్‌కౌర్, సోహన్‌సింగ్ ముగ్గురు రాష్ట్ర ప్రభుత్వానికి, టీఆర్‌ఎస్ పార్టీకి వ్యతిరేకంగా తప్పుడు ఆరోపణలు చేస్తూ. పార్టీ ప్రతిష్టలను అప్రతిష్టపాలు చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర మంత్రి గంగుల కమలాకర్‌పై సోహన్‌సింగ్ చేసిన ఆరోపణలు తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. టీఆర్‌ఎస్ పార్టీలో ఉంటూ పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తున్న ఆముగ్గురిని వెంటనే పార్టీనుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. స్పందించి టీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి రామకృష్ణారావు మాట్లాడుతూ ముగ్గురిపై వస్తున్న ఆరోపణలను పార్టీ అధిష్టానానికి తీసుకువెళ్లి అధిష్టానం సూచన మేరకు తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో కరీంనగర్ కార్పొరేటర్ వాల రమణారావు, ఐలేందర్‌యాదవ్, శారదరవీందర్, కరీంనగర్ టీఆర్‌ఎస్ కార్పొరేటర్ పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 11 నుండి 17 వరకు వార్షికోత్సవాలను జయపద్రం చేయండి

### - కోడం స్వామి

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండంలోని వివిధ గ్రామాలలో సిపిఐ మండల శాఖ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 11 నుండి 17 వరకు నిర్వహించే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్స వాలను ఘనంగా నిర్వహించాలని, ఆనాడు తెలంగాణ సాయుధ పోరాటాన్ని స్మరించుకుని గ్రామ గ్రామాన సిపిఐ జెండాలు ఎగరవేసి విజయవంతం చేయాలని సిపిఐ మండల పార్టీ కార్యదర్శి కోడం స్వామి ఒక ప్రకటన తెలిపారు.

## కానరాని చాకలి అయిలమ్మ వర్ధంతి

### - పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

ముత్తారం, ప్రభాతవార్త.

నిజాం రజాకార్లను, భూస్వాములను ఎదురించి దున్నే వాడికే భూమి కావాలని, వెట్టి చాకిరి విముక్తి కోసం భూ పోరాటంలో పాల్గొన్న తెలంగాణ వీరవనిత చాకలి అయిలమ్మకు ముత్తారం మండలంలో నివాళి అర్పించేందుకు కరువయ్యారు. తెలంగాణ వీరవనిత చాకలి అయిలమ్మ 37వ వర్ధంతి కార్యక్రమాలు మండలంలో మచ్చుకైనా కానరాలేదు. శనివారం రాష్ట్ర వ్యాప్తంగా అధికారికంగా నిర్వహించబడ్డ చాకలి అయిలమ్మ వర్ధంతి కార్యక్రమాలు ముత్తారం మండలంలోని ఏ ప్రభుత్వ కార్యాలయంలో గానీ, ఏ రాజకీయ పార్టీలు గానీ, కుల సంఘాలు గానీ నిర్వహించక పోవడం గమనార్హం. అయితే రెండవ శనివారం ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు దినం కావడంతో వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించలేకపోయామని ప్రభుత్వ అధికారులు చెబుతుండగా ఏ రాజకీయ పార్టీ నాయకులు గానీ, కుల సంఘాల నాయకులు గానీ అయిలమ్మ వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించకపోవడం పట్ల పలువురు విమర్శిస్తున్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన జడ్పీ చైర్మన్

ముత్తారం, ప్రభాతవార్త.



రామగిరి మండలం ఆది వారం పేట గ్రామానికి చెందిన ఏలువాక కుమార్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమా దానికి మృతి చెందగా, ఇదే గ్రామానికి జక్కుల కొమురక్క ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాలను జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ శనివారం పరామర్శించారు. మృతుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట తెరాసా మండల అధ్యక్షులు శంకేసి రవీందర్, సర్పంచ్ మైదం కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్, ఎంపిటిసి రాజయ య తదితరులున్నారు.

## వైయస్సార్ పార్టీ నాయకుల సంబరాలు

కరీంనగర్ రూరల్, ప్రభాత వార్త:

షర్మిల ప్రజా ప్రస్థానం పాదయాత్ర శనివారంతో రెండు వేల కిలోమీటర్లు దాటానున్న సందర్భంగా కరీంనగర్ జిల్లాలోని వైయస్సార్ తెలంగాణ పార్టీ కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకుంటూ స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వరాల శ్రీనివాస్ మాట్లాడుతూ... రానున్న రోజుల్లో షర్మిల సిఎం కాయడం ఖాయమని, తెలంగాణలో రాజకీయ పరిస్థితులను బట్టి చూస్తే, వైయస్సార్ తెలంగాణ పార్టీకే ఎక్కువ అవకాశాలు ఉన్నట్లు ఇంటెలిజెన్స్ వర్గాలు చెబుతున్నది నిజమే అని ఆశాభావం వ్యక్తం చేశారు. షర్మిల సిఎం అయితే ప్రజలకు ఒక తల్లి ప్రేమ దొరికే అవకాశం ఉందని, మంచి పరిపాలన అందించి రాజశేఖర్ రెడ్డి లాంటి పరిపాలన మళ్ళీ ప్రజలకు అందించడమే తమ ధ్యేయంగా షర్మిల ముందుకు నడుస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ తెలంగాణ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## కొవ్వొత్తులతో చాకలి ఐలమ్మకు ఘన నివాళులు

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలం హరిపురం గ్రామంలో తెలంగాణ వీర వనిత, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ కొవ్వొత్తులతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువ, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన నిప్పు కణిక, మహిళలోకానికి స్ఫూర్తి నిచ్చిన ధీరవనిత చాకలి ఐలమ్మ అని వారన్నారు. కొవ్వొత్తులతో ర్యాలీ తీసి ఐలమ్మకు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్యారవేణి శ్రీనివాస్, తుమ్మల సదయ్య, ఈద ఓదెల, తోట్ల సారయ్య, గ్యారవేణి రామలింగం, ఈద శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## రెండు ట్రాన్స్ఫార్మర్స్ ఏర్పాటు

రామగిరి-ప్రభాతవార్త



రామగిరి మండలంలోని రత్నాపూర్ గ్రామంలో శనివారం రెండు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్స్ ఏర్పాట్లను విద్యుత్ శాఖ అధికారులు ఏర్పాటు చేశారు. వివరాల్లోకి వెళ్ళితే రామగిరి మండలంలోని రత్నాపూర్ గ్రామ పరిధిలోని సంజీవ్ నగర్, విశ్వబ్రహ్మణుల వీధులో గల ట్రాన్స్ఫార్మర్స్ ఇటీవలే కురిసిన భారీ వర్షంతో పాడు పిడుగు పాటుతో కాలిపోయావి, ఈ క్రమంలో గ్రామా సర్పంచ్ పల్లె ప్రతిమ విద్యుత్ శాఖకు సమాచారం ఇవ్వడంతో డీఈ తిరుపతి, ఏఈ కిషోర్‌లు శనివారం కాలిపోయిన వాటి స్థానంలో మరో ట్రాన్స్ఫార్మర్స్ ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ప్రతిమ, గ్రామాస్తులు పరిశీలించి సంతోషం వ్యక్తం చేశారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన పరిషత్ చైర్మెన్ మధు

రామగిరి-ప్రభాతవార్త



రామ గిరి మండలం లోని ఆది వారంపేట్ గ్రామంకు చెందిన వారు ఇటీవలే మర ణించిన వారి కుటుంబాలను శనివారం జిల్లా పరిషత్తు చైర్మెన్ పుట్ట మధుకర్ పరామ ర్శించారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని ఆదివారంపేట్ గ్రామంకు చెందిన ఎలువాక కుమార్, జక్కుల కొమురమ్మలు ఇటీవలే వేర్వురు కారణాలతో మరణించగా వారి కుటుంబ సభ్యులను మండల తెరాస నాయకులతో కలిసి జిల్లా పరిషత్తు చైర్మెన్ పుట్ట మధుకర్ మృతుల చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళ్ళు అర్పించారు. అనతరం వారి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నా ఆయన వారి కుటుంబ సభ్యులను ఓదార్చు. ఆయన వేంట మార్కెట్ కమీటి చైర్మెన్ పూదరి సత్యనారాయణ గౌడ్, తెరాస మండల అధ్యక్షులు శెంకేషి రవీందర్, గ్రామా సర్పంచ్ మైదం కుమార్ తదితరులున్నారు.

## అత్యధిక వేలం పాట పాడి లడ్డు దక్కించుకున్న రాకేష్ - సౌజన్య దంపతులు

### - లడ్డుకు 15వేల 16 రూపాయలు

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండల కేంద్రంలో శ్రీ పార్వతి శంభు లింగేశ్వర స్వామి దేవస్థానంలోని మహా గణపతి లడ్డు గత కొన్ని సంవత్సరాలుగా భక్తుల కొర్కెలు తీర్చే గణపతి లడ్డుగా 9 రోజులు పూజలు అందుకున్న గణపతి లడ్డు ప్రసాదం గత కొన్ని సంవత్సరాలుగా ఈ లడ్డు ప్రసాదాన్ని దక్కించుకున్న వారి కోరికలు నేరవేరాయని,వారికి సంతానం కూడా కలిగిందని, ఈ గణపతి లడ్డుకు మహాత్యం ఉందని, భక్తుల నమ్మకం శనివారం గణపతి లడ్డు వేలం పాటలు పోటాపోటిగా సాగాయి. 15వేల 16 రూపాయలు పాట పాడి గణపతి లడ్డు ప్రసాదాన్ని రామినేని రాకేష్ - సౌజన్య దంపతులు అందుకున్నారు. ఈ వేలంపాట కార్యక్రమంలో ఆలయ కమిటి నిర్వాహకులు నాగపురి రవి, పడాల మల్లయ్య, కోటగిరి స్వామి, కోటగిరి కుమారస్వామి, శ్రీపతి రాజయ్య, ఐలి శ్రీనివాస్, మోటపోతుల అనిల్, వెంకటేష్, చింతల పరశురాం, అమ్మడగోని కుమార్, పోతుగంటి మహేష్, మార్క సదానందం, రామినేని లింగయ్య, ఇండ్ల సమ్మయ్యతో పాటు యువకులు పాల్గొన్నారు.

## గీత కార్మికునికి రూ.15వేల ఆర్థిక సహాయం

మానకొండూర్, ప్రభాతవార్త:



మండలంలోని ఊటూరు గ్రామానికి చెందిన దొమ్మటి సదయ్య అనే గీత కార్మికుడు ఇటీవల ప్రమాదవశాత్తు తాటిచెట్టు పైనుండి జారిపడగా తీవ్ర గాయాలయ్యాయి. కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందాడు. రాష్ట్ర గీత పారిశ్రామిక ఆర్థిక సంస్థ ద్వారా దొమ్మటి సదయ్యకు ఆర్థిక సహాయంగా రూ.15వేల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. ప్రభుత్వం మంజూరు చేసిన చెక్కును గ్రామసర్పంచ్ ఎలగందుల సుదర్శన్, ఎంపీటీసీ గోపు మమతశ్రీనివాస్‌రెడ్డ, సర్వాయిపాపన్న జిల్లా ఉపాధ్యక్షుడు సిరిశెట్టి రాజేందర్‌గౌడ్ శనివారం అందజేశారు. గీత కార్మికుని కుటుంబానికి ఆర్థిక సాయంగా చెక్కు మంజూరుకు కృషి చేసిన రాష్ట్ర బీసీ శాఖ మంత్రి గంగుల కమలాకర్, మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, ఆర్థిక సంస్థ ప్రిన్సిపాల్ సెక్రటరీ బుర్ర వెంకటేశంగౌడ్, జిల్లా అధికారి రవీందర్, సర్వాయి పాపన్న రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సంపూర్ణ మలేశం, జిల్లా అధ్యక్షుడు మేడగోని బుచ్చయ్యగౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఊటూరు గౌడ సంఘం అధ్యక్షుడు పడాల లక్ష్మయ్య, ఉపాధ్యక్షుడు సిరిశెట్టి శ్రీనివాస్‌గౌడ్, డైరెక్టర్లు మూల వీరయ్య, దొమ్మటి శ్రీనివాస్‌గౌడ్, పడాల రమేష్‌గౌడ్, మూల కుమార్ పాల్గొన్నారు.

## గంగిపల్లిలో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

మానకొండూర్, ప్రభాతవార్త:




మండల పరిధిలోని గంగిపల్లి గ్రామంలో శనివారం గ్రామ కొమురెల్లి యూత్ అధ్యక్షుడు ముఖ్యర సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ మాశం శాలని సాగర్, ఉపసర్పంచ్ తాళ్లపల్లి సంపత్‌గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడతూ భూమికోసం భుక్తికోసం వెట్టి చాకిరీ కోసం పోరాడి తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటి చెప్పిన మహిళలోకానికి స్ఫూర్తినిచ్చిన వీర వనిత చాకలి ఐలమ్మ అన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం సభ్యులు ఎర్ర రాములు, రాజవీరు. రాజ్‌కొమురవెల్లి, సంపత్, అనిల్, మనీసాయి, ముక్కెర సాగర్, స్వామి, మణికంఠ, హరీష్, పానకొండ దేవేందర్, ఆంజనేయులు, అర్జున్ పాల్గొన్నారు.

## గీత కార్మికుడుకి ప్రభుత్వ ఆర్థిక

ఎలిగేడు,ప్రభాతవార్త :

ఎలిగేడు మండలం ధూళికట్ట గ్రామానికి చెందిన భూసారపు



పర్శారాములుగౌడ్ ఇటీవల తాటిచెట్టుపై నుండి పడిగాయాలు కావడంతో సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంక్షేమ సంఘం పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు బత్తిని శ్రీనివాస్‌గౌడ్ జిల్లా అధ్యక్షుడు శంకర్‌గౌడ్‌కు తెలుపగా బీసీ కార్పొరేషన్ ద్వారా ఆసుపత్రి ఖర్చులకోసం 15,000 కార్పొరేషన్ అధికారి రంగారెడ్డి చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గొల్లె కావేరి,కార్యదర్శి మహేందర్‌రెడ్డి,గౌడ సంఘం అధ్యక్షుడు భూసారపు నరసయ్య గౌడ్లు పాల్గొన్నారు.

## మైసమ్మ ఆలయానికి నీటి వసతి కల్పించాలి

వీర్నపల్లి, ప్రభాతవార్త:



వీర్నపల్లి మండల కేంద్రానికి చేరువలో ఉన్న మైసమ్మ ఆలయానికి నీటి వసతి కల్పించాలని ఆటో యూనియన్ సభ్యులు డిమాండ్ చేశారు. శనివారం ఆలయ ఆవరణలో పత్రికా విలేఖరుల సమావేశాన్ని నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకునే భక్తుల సంఖ్య రోజురోజుకు పెరుగుతుందని తెలిపారు. మొక్కులు చెల్లించుకునేందుకు వచ్చే భక్తులకు సౌకర్యాలు, నీటి వసతి లేవన్నారు. బోరుబావి తవ్వకాన్ని అటవీశాఖ అధికారులు అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. వెంటనే బోరు వేసేందుకు అనుమతులు ఇవ్వాలని కోరారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సౌకర్యాల కల్పనకు కృషి చేయాలని కోరారు.

## ఆరుబయటే అంగన్‌వాడీ చిన్నారులు

వీర్నపల్లి, ప్రభాతవార్త:



అద్దె చెల్లింపులో జాప్యం, ప్రభుత్వం ఇచ్చే అద్దె గిట్టుబాటు కాక ఇంట్లో అంగన్‌వాడీ కేంద్రం నిర్వహణకు యజమాని అనుమతించలేదు. దీంతో సుమారు రెండు గంటల పాటు చిన్నారులు బయటే నిల్చున్న ఘటన వీర్నపల్లి మండలం భూక్యతండాలో శనివారం చోటుచేసుకుంది. అంగన్‌వాడీ నూతన భవనం అసంపూర్తిగా ఉందని స్థానికులు తెలిపారు. నిర్మాణాన్ని చేసిన కాంట్రాక్టర్‌కు డబ్బులు చెల్లించకపోవడంతో నూతన భవనంలోనికి మారేందుకు అడ్డుపడుతున్నాడని తెలిపారు. కాంట్రాక్టర్‌కు డబ్బులు చెల్లించి స్వంత భవనాన్ని వినియోగంలోకి తెచ్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఇంటి యజమానిని గ్రామస్తులు సముదాయించి చిన్నారులు లోనికి పంపించారు.

## కోనాయిపల్లి అంగన్వాడీ సెంటర్‌లో రాగిలడ్డూ పంపిణీ

వేములవాడ, ప్రభాతవార్త :



వేములవాడ మండలం కోనాయిపల్లి అంగన్వాడీ కేంద్రాల్లో రాగిలడ్డూలను పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఐదు సంవత్సరాలలోపు ఉన్న పిల్లలకు ఎత్తుకు తగిన బరువు ఉండాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ గడ్డమీది లావణ్య శ్రీనివాస్, బూర సదానందం మాట్లాడుతూ ప్రతిఒక్కరూ మంచి ఆహారాన్ని తీసుకోవాలని, ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరిని జాగ్రత్తగా చూసుకోవాలని తెలిపారు. ప్రతిఒక్కరూ రాగిలడ్డూ తిని మంచి పోషక విలువలు పొందాలని, రాబోయే తరాలకు పిల్లల ఆరోగ్యం దేశానికి అత్యంత ముఖ్యమైనది అన్నారు. ఏఎన్ఎం కవిత మాట్లాడుతూ పిల్లలందరికీ టైం ప్రకారం వ్యాక్సినేషన్ చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ ఉమ, 30 మంది పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## సుభాష్‌నగర్‌లో పోషణమాసం వేడుకలు

వేములవాడ, ప్రభాతవార్త :

పోషణమాసం సందర్భంగా వేములవాడ పట్టణంలోని సుభాష్‌నగర్ అంగన్వాడీ కేంద్రంలో పోషణమాసం వేడుకలను శనివారం నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహించిన మిల్లెట్ ఫుడ్ ఫెస్టివల్‌లో మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, కమిషనర్ శ్యాంసుందర్‌రావు హాజరై 18 నెలల నుండి 5 సంవత్సరాల పిల్లలకు రాగి లడ్డూలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సృజన, అంగన్వాడీ టీచర్లు కె.లత, జె.శ్రీదేవి, ఆయాలు, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## మైదానం నిర్వహణ సరిగ్గా లేకపోవడంతో సమస్యలు

### - సమస్యలను పరిష్కరించాలని జిఎంకు వినతి

మైటెంక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 2 పరిధిలో యైటింక్లయిన్ కాలనీలోని ఎజెపి అబ్దుల్ కలాం స్టేడియం నిర్వహణ సరిగ్గా లేకపోవడంతో సమస్యలు తలెత్తుతున్నాయని టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు ఐలి శ్రీనివాస్ అన్నారు. దీంతో మైదానంకు వచ్చే వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. మైదానంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఈ సందర్భంగా ఆర్జీ 2 జిఎం ఎ.మనోహర్‌ను శనివారం కలిసి ఆయన వినతి పత్రాన్ని సమర్పించారు. ఎగుడుదిగుడు వాకింగ్ ట్రాక్‌ను లెవలింగ్ చేయాలని, గ్రౌండ్ ప్రాంగణాన్ని శుభ్రం చేయించాలని, చుట్టూ ఉన్న పొదలను తొలగింపజేయాలని, గ్రౌండ్ కోసం కేర్ టేకర్‌ను ఏర్పాటు చేయాలని, వివిధ సమస్యలపై ఈ సందర్భంగా జిఎంకు వివరించారు. వీటిని పరిష్కరించేందుకు జిఎం సానుకూలంగా స్పందించారని ఐలి శ్రీనివాస్ తెలిపారు.

## పోషణమాసంలో భాగంగా రాగి లడ్డూల పంపిణీ

రుద్రంగి, ప్రభాతవార్త :




పోషణమాసోత్సవాల్లో భాగంగా రుద్రంగి గ్రామపంచాయతీ కార్యాలయంలో అంగన్వాడీ కేంద్రాల్లో దాదాపు 500 మంది పిల్లలకు రాగి లడ్డూల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఎంపిడివో, ఎంపీవో, ఎంపిటిసి మంచె లావణ్య హాజరై పిల్లలకు రాగి లడ్డూలను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ మాసంలో మూడు శనివారాలు గ్రామపంచాయతీ నుండి రాగిలడ్డూల పంపిణీ చేయడం జరుగుతుందని ఆ తర్వాత పిల్లలు మంచి ఆరోగ్యవంతమైన జీవితం గడపడం కోసం ఎలాంటి పౌష్టికాహారలోపం లేకుండా ఉండడం కోసం వారి ఇంటి దగ్గర తల్లిదండ్రులు పిల్లలకు యథావిధిగా కొనసాగించాలని తెలిపారు. ప్రభుత్వ సూచనల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాబోయే తరానికి పిల్లలు ఆరోగ్యవంతమైన జీవితం గడపడం కోసం ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు, సీఏలు పాల్గొన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### - పొలాలకు వెళ్ళే రైతులు జాగ్రత్తలు పాటించాలి : కేజీఆర్

### - మోహినికుంట గ్రామ ప్రజలు శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో ఉండవద్దు : సర్పంచ్ కె.వనజ

ముస్తాబాద్, ప్రభాతవార్త :



మండలం లోని ప్రజలందరూ భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జాగ్రత్తలు పాటించాలని చెరువులు, కుంటలు, వాగుల వద్దకు ప్రజలు వెళ్ళవద్దని, ముఖ్యంగా రైతులు పొలాల వద్దకు వెళ్లేవారు తగు జాగ్రత్తలు పాటించాలని, ముఖ్యంగా విద్యుత్ మోటార్ స్టార్టర్ల విషయంలో జాగ్రత్తగా ఉండాలని మండల రైతుబంధు అధ్యక్షులు కల్వకుంట్ల గోపాల్‌రావు మండల ప్రజలకు సూచించారు. మోహినికుంట గ్రామ ప్రజలు శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో ఉండవద్దని ఎవరికైనా అలాంటి ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని అవసరమైతే పునరావాసం కల్పిస్తామని అలాగే గ్రామంలో వినాయక నిమజ్జన కార్యక్రమం చేస్తున్నవారు పలు జాగ్రత్తలు పాటించాలని, చెరువులు కుంటల వద్ద జాగ్రత్తగా ఉండాలని గ్రామ ప్రజలకు గ్రామ సర్పంచ్ కల్వకుంట్ల వనజ గోపాల్‌రావు సూచించారు.

## సేవారత్న బిరుదు అందజేత

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త



స్ఫూర్తి సొసైటీ ఇండియా ఆధ్వర్యంలో మండలంలోని అయిలాపూర్ గ్రామానికి పద్మశాలీ సంఘ అధ్యక్షుడు కటుకం గణేష్ భారతీయ సేవ రత్న బిరుదును ఇస్తూ జ్ఞాపికను అందజేశారు. కరోనా సమయంలో చేసిన సేవలకు గానూ ఫౌండర్ ఆకుల రమేష్ ఉస్మానియా లా డీన్ వినోద్, స్ఫూర్తి సొసైటీ సభ్యులు వాసం భూమానందులు అందజేశారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

కథలాపూర్, ప్రభాతవార్త

మండలంలోని సిరికొండ గ్రామానికి చెందిన నాయకులు, సిరికొండ ప్యాక్స్ చైర్మెన్ చుక్క దేవరాజం తండ్రి ఇటీవల మరణించారు. కాగా ఆయన కుటుంబాన్నిమార్కెట్ కమిటీ చైర్మెన్ వర్ధినేని నాగేశ్వర్‌రావు పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట వైస్ చైర్మెన్ నాంపెల్లి లింబాద్రి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జెల్ల వేణుగోపాల్, తెరాస నాయకులున్నారు.



## ఆర్ఎఫ్‌సిఎల్ దందాలో తెర మీదకు వస్తున్న కార్పొరేటర్లు

### - అధికార పార్టీకి మరోసారి తలనొప్పి

గోదావరిఖని, ప్రభాతవార్త.




రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సిఎల్)లో జరిగిన ఉద్యోగాల దందాలో అధికార పార్టీకి చెందిన ఒక కార్పొరేటర్ బహిరంగంగా బట్టబయలు అయ్యింది. మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియాకు చెందిన కొంత మంది యువకుల నుంచి రామగుండం నగర పాలక సంస్థకు చెందిన ఒక కార్పొరేటర్ డబ్బులు తీసుకొని ఆర్ఎఫ్‌సిఎల్‌లో ఉద్యోగం పెట్టించినట్లు ప్రచారం జరుగుతుంది. పెద్ద మొత్తంలో డబ్బులు తీసుకున్న సదరు కార్పొరేటర్ ఫైవ్ స్టార్ కంపెనీకి చెందిన సబ్ కాంట్రాక్టర్‌కు ముట్ట జెప్పానని చెబుతున్నారు. అయితే సదరు సబ్ కాంట్రాక్టర్ ముంజ హరీష్ ఆత్మహత్య కేసులో రిమాండ్‌లో ఉన్నారని, తనను ఉద్యోగం నుంచి తొలగించిన నాటి నుంచి డబ్బులు అయినా ఇప్పించండి... లేదా ఉద్యోగం అయినా ఇప్పించమని ఎన్నిసార్లు తిరిగినా సరైన సమాధానం ఇవ్వడం లేదని, తిప్పి... తిప్పి కాళ్ళు అరిగిపోతున్నాయని వాపోయారు. కాగా మరి కొందరు బాధితులు తమ ఉద్యోగాలు పోయాయని నిర్ధారించుకున్న యువకులు ఏమి చేయాలో అర్థం గాక తమ డబ్బులు వాపస్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. దాదాపు 10 మంది కార్పొరేటర్లు ఈ ఉద్యోగాల వ్యవహారంలో సంబంధం ఉన్నట్లు చెప్పుకుంటున్నారు. ఆర్ఎఫ్‌సిఎల్ బాధితుల సమస్యలపై ఒక వైపు అఖిల పక్ష కమిటీ కొనసాగుతుండగా మరోవైపు కొందరు బాధితులు ఓ మున్సిపల్ కార్పొరేటర్ డబ్బులు తీసుకున్నాడన్న ఆరోపణలు చర్చనీయాంశంగా తయారయింది.

## పోశెట్టిపల్లిలో గణేషలడ్డూ వేలం పాట

### - 66 వేలకు లడ్డూ దక్కించుకున్న భక్తుడు గోపు మల్లేశం

వేములవాడ, ప్రభాతవార్త :

వేములవాడ మండలం పోశెట్టిపల్లి గ్రామంలో గణేష్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతిష్టించిన వినాయకుని వద్ద ఉంచిన లడ్డూ వేలం పాటను శనివారం నిర్వహించారు. ఈ లడ్డూ వేలం పాటలో గోపు మల్లేశం(వైభవ్) 66 వేలకు లడ్డూను దక్కించుకున్నారు. గత 18 సంవత్సరాలుగా నిర్వహించబడుతున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా స్వామివారి లడ్డూ వేలం పాటలో రికార్డు స్థాయిలో ధర పలికినట్లు నిర్వాహకులు తెలిపారు.

# ఆసరాతో ఆత్మవిశ్వాసం పెంచాం....పేదల ఆత్మీయ బంధువు కెసిఆర్

- కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు



**మెట్‌పల్లి - ప్రభాతవార్త :** ఆసరా పెన్షన్లతో ఆత్మవిశ్వాసం పెంచాం....పేదల ఆత్మీయ బంధువు ముఖ్యమంత్రి కెసిఆర్ అని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు తెలిపారు. శనివారం మల్లాపూర్ మండలంలోని దాంరాజ్‌పల్లి గ్రామంలోని జడ్పిహెచ్‌ఎస్ స్కూల్ దాంరాజ్‌పల్లి, పాతదాంరాజ్‌పల్లి, మొగిలిపేట్, ఒబూలాపూర్, ఓబులాపూర్ తండా, సంగం శ్రీరాంపూర్, వాల్గొండ, వాల్గొండ తండా గ్రామాలకు చెందిన 473 నూతన పెన్షన్ల లబ్దిదారులకు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అలాగే అసరా పెన్షన్లతో పాటు రూ.115000విలువ గల సిఎం రిలిఫ్ ఫండ్ చెక్కులను, రూ.400464ల విలువగల కళ్యాణలక్ష్మి చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో లేని విధంగా సంక్షేమ పథకాలను తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశపెట్టి దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రాన్ని నిలిపిన ఘనత సిఎం కెసిఆర్‌కు దక్కుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని సంక్షేమ పథకాలైన రైతు బంధు, రైతు భీమా, ఉచిత కరెంట్, వృద్ధాప్య, వికాలంగుల, వితంతు, బీడి పెన్షన్లతో పాటు కళ్యాణలక్ష్మి, దళితబంధు పథకాలను ప్రవేశపెట్టి కెసిఆర్ అందరి మన్ననలను పొందారాన్నారు. అన్ని వర్గాల అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్రాన్ని



ముందుకు తీసుకువెళ్త ప్రతిపక్ష పార్టీలు గగ్గోలు పెడుతూన్నయని ఎవరు ఎన్ని కుట్రలు పన్నిన మళ్ళీ వచ్చే ఎన్నికలలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడడం ఖాయమని జోస్యం చెప్పారు. అర్హులైన పెన్షన్ రానివాళ్ళు ఎవరు అందోళన చెందవద్దని వారికి త్వరలోనే మంజూరు చేసి ఆదుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, ఆధికారులు, టిఆర్ఎస్ నాయకులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

**కెసిఆర్ సార్‌తోనే మా బతుకు...:** ఆయన లేకుంటే నాలాంటి వాళ్ళు ఎందరో నూతుల పడి సత్తుండే : సాతారాం గ్రామ ఆసరా లబ్దిదారురాలు నూతన పెన్షన్లను లబ్దిదారులకు పంపిణీ కార్యక్రమంలో భాగంగా మండలంలోని సాతారాం గ్రామంలో కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు శనివారం నూతన లబ్దిదారులకు ఆసరా పెన్షన్లను పంపిణీ చేస్తున్న తరుణంలో...సాతారాం గ్రామానికి చెందిన ఓ లబ్దిదారురాలు కెసిఆర్ సార్‌తోనే మా బతుకులు వెలుగులోకి వచ్చాయని, కుటుంబ సభ్యులు విస్మరిస్తున్న సమయంలో సిఎం కెసిఆర్ ఇంటి పెద్ద కొడుకుగా వ్యవహరిస్తూ మాకు ఆసరా పెన్షన్లను అందజేస్తున్నాడాని సిఎం కెసిఆర్ సార్ లేకుంటే మాలాంటి వాళ్ళు ఎందరో నూతుల పడి సత్తుండే అని ఎమ్మెల్యేతో తెలిపింది.

# పేద ప్రజలకు ప్రభుత్వం అండా

- ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** టిఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజలకు అండగా నిలిస్తుందని ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల పట్టణ బీట్ బజార్ కి చెందిన కె.నరేంధర్ క్యాన్సర్ సంబందిత వ్యాదితో బాదపడుతూ వైద్య సహాయం నిమిత్తం ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్‌ను పట్టణ నాయకులు సమిండ్ల శ్రీనివాస్ కలిసి సంప్రదించగా స్పందించిన ఎమ్మెల్యే,ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన 5.5 లక్షల విలువగల ఎల్వోసిని నిమ్స్‌లో చికిత్స నిమిత్తం నరేంధర్ కుటుంబ సభ్యులకు శనివారం జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో అందజేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న (సిఎంఆర్‌ఎఫ్) పేదలకు వరంలా మారిందని ఎంతో మంది నిరుపేద ప్రజలకు వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం సహాయనిధి నుండి రిలీఫ్ ఫండ్,ఎల్‌ఓసి ల ద్వారా ఆర్థిక సహాయం అందుతున్నదని,వైద్యం చేయించుకునే ఆర్థిక స్తోమతలెని ప్రజలందరు సీఎం రిలీఫ్ ఫండ్ సేవలను వినియోగించుకోవాలని ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు.ప్రత్యేక చొరవ తీసుకొని సీఎం సహాయనిది ద్వారా తమకు అందించిన ఆర్థిక సహాయానికి నరేంధర్ కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పులి నర్సయ్య,తిరుమలయ్య,ముకేష్ ఖన్నా,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ జెండాలు మోసిన వారిని మోసం చేసే చరిత్ర కాంగ్రెస్‌ది

- బహుజనులకు రాజ్యాధికారం వచ్చేవరకు పోరాటం ఆగదు - జడ్పీచైర్మన్ పుట్ట మధు

**మంథని - ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీకోసం జెండాలు మోసిన కార్యకర్తలకు పార్టీలో ఏమాత్రం న్యాయం జరుగకపోగా వారిని మోసం చేసే చరిత్ర మంథని నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీకి ఉందని జడ్పీచైర్మన్ పుట్ట మధు అన్నారు. శనివారం మంథని పట్టణంలోని రాజగృహాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మంథని నియోజకవర్గంలో 40సంవత్సరాల్లో కాంగ్రెస్ పార్టీకోసం పనిచేసిన ఒక్క కార్యకర్తకు పదవులు ఇవ్వకుండా నియంతపాలనకు తండ్రికొడుకులు నిదర్శనంగా నిలిచారని ఆయన అన్నారు. ఎంతోమంది సీనియర్ కాంగ్రెస్ నాయకుల ఎదుగుదలకు అడ్డుకట్టవేశారని ఆయన అన్నారు. ఆనాటి నుండి ఈనాటి వరకు చాలామంది కాంగ్రెస్ నాయకులు పార్టీ జెండా మోస్తూన్నను వారికి ఏలాంటి గుర్తింపు లేదన్నారు. పేదబడుగు బలహీనవర్గాల వారికి పదవులు ఇస్తే వారు ఎక్కడ ఎదుగుతారోనని వారిని అణిచివేసే విధంగా నియంత పాలన చేసారన్నారు. పార్టీకోసం పనిచేసే వారికి ఎందుకు విలువనివ్వటం లేదని అదేవిధంగా పార్టీకోసం పనిచేసి పార్టీని వీడుతానంటే కిషన్‌రెడ్డిపైన గంజాయి కేసు పెట్టించి ఇరికించాలని చూసింది ఎమ్మెల్యే శ్రీదర్‌బాబు కాదా అని ఆయన ప్రశ్నించాడు. నియోజకవర్గంలో ఎంతో మంది సీనియర్ కాంగ్రెస్ నాయకులు పార్టీకోసం పనిచేసినవారికి ఏలాంటి పదవులు దక్కకపోవటంతో వారు అన్నివిధాలుగా పార్టీకోసం నష్టపోయారని అలాంటి వారికి ఎందుకు పదవులు ఇవ్వలేదన్నారు. అదేవిధంగా పార్టీకోసం పనిచేసేవారిని ఆర్థికంగా ఎదగకుండా చేసిన ఘనత శ్రీదర్‌బాబుకే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజల ఒట్లతో గెలిచిన ఎంపిపిలను, జడ్పీటీసీలను మళ్లీ తెరపైకి రానీయకుండా చేసిన చరిత్ర వారికి



ఉందన్నారు. కాని టిఆర్ఎస్ ప్రభుత్వంలో తమ హాయంలో పార్టీ జెండాను నముకున్న ప్రతికార్యకర్త ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలన్నదే తన ఆకాంక్షఅని ఆయన అన్నారు. ఎంతోమంది కాంగ్రెస్‌నాయకులు పార్టీని వీడి టిఆర్ఎస్‌లోకి వచ్చినవారికి తాము పదవులు కట్టబెట్టామని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీనుండి వచ్చిన వారిని చిన్నబుచ్చకుండా వారి అనుభవాన్ని దృష్టిలో పెట్టుకుని పదవులు ఇచ్చామన్నారు. తాను ఒక్కడినే అధికారంలో ఉండాలని తనచుట్టుఉన్న వారికి పదవులు రాకుండా చూసే తత్వం తనది కాదన్నారు. నియోజకవర్గంలో బడుగులకు రాజ్యాధికారం రావాలన్నదే తమ ఆకాంక్షఅని నియోజకవర్గంలో ఎస్సీ,ఎస్టీ, బిసి, మైనార్టీల బలోపేతం కోసం తన పోరాటం ఆగదన్నారు. ఈ విలేకరుల సమావేశంలో భూపాలపల్లి జడ్పీ చైర్మన్ జక్కు శ్రీహర్షిణి, మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ, మంథని జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్,సింగిల్‌విండో చైర్మన

# 12వ తేదిలోగా విఆర్‌ఏల సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమం ఉధృతం చేస్తాం




**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** గత 48 రోజులుగా విఆర్‌ఏలు తమ న్యాయపరమైన సమస్యల పరిష్కారం కోసం జగిత్యాల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద సమ్మె చేస్తున్న విఆర్‌ఏల సమస్యలను ఈ నెల 12వ తేదిలోగా పరిష్కరించకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.విఆర్‌ఏలు మనస్తాపం చెంది ఆత్మ బలిదానాలు చేసుకున్నా కూడా ముఖ్యమంత్రి కెసిఆర్‌కు చీమకుట్టినట్లు కూడా కాకపోవడం విడ్డూరమన్నారు.కెసిఆర్ కుటుంబంలో మాత్రం కవితకు ఉద్యోగం లేకపోతే వెంటనే ఎమ్మెల్సీ పదవి ఇచ్చికట్టబెట్టిన కెసిఆర్‌కు మా కుటుంబాల మా ఉద్యోగ్యాలకు భద్రత కల్పించడం లేదని ప్రశ్నించారు.ఎన్నికల సమయంలో విఆర్‌ఎలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని కెసిఆర్‌కు విఆర్‌ఏ సంఘ నాయకులు సూచించారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక మా బ్రతుకులు బాగు పడుతాయి అని అనుకున్నామని,కాని ఇలా బజారుపాలు అవుతామని ఊహించలేమని తెలిపారు.విఆర్‌ఎలు అంతా కలిసికట్టుగా ఉన్నామని మా సమస్యలు పరిష్కరించకుంటే రాబోయే రోజుల్లో మా సత్తా చాటుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా విఆర్‌ఏ జెఎసి అధ్యక్షులు ద్యాగల గంగారం, కో కన్వీనర్ తిరుపతి,కోశాదికారి శంకర్,డివిజన్ అధ్యక్షుడు ప్రవీణ్, నాగరాజు, అశోక్, సుంకర తిరుపతి, తుమ్మల నాగరాజు, ప్రవీణ్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# నెలరోజుల తర్వాత మళ్లీ మానీటిసవ్వడి

-మూడురోజులుగా జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు

-దిగువమానేరులోకి భారీగా వరద -ఆరుగేట్లు ఎత్తి దిగువకు నీటిని వదిలినన అధికారులు

**తిమ్మాపూర్, ప్రభాతవార్త:** ఈ వానకాలం సీజన్‌లో జూలై చివరి వారంలో రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురిశాయి. పది రోజులు కురిసిన వానలకు జలాశయాలన్ని నిండుకుండలా మారాయి. ఎగువనుంచి దిగువ మానేరు జలాశయంలోకి కూడా భారీగా ఇన్‌ఫ్లో రావడంతో ప్రాజెక్టు చరిత్రలోనే జూలై చివరి వారంలో ఈసీజన్‌లో మొదటిసారి గేట్లు ఎత్తారు. సుమారు పదిరోజుల పాటు నీటి విడుదల కొనసాగింది. తర్వాత వరణుడు ముఖం చాటేయడం ఆయకట్టుకు కాలువ ద్వారా నీటిని మూడు రోజులుగా వరుణుడు దంచి కొడుతుండడంతో దాదాపు నెలరోజుల తర్వాత మళ్లీ మానేరు జలాశాయం నిండుకుండలా మారింది. ఎగువ నుంచి భారీగా వరద ప్రాజెక్టులోకి వస్తుండడంతో ఎస్సారెస్పీ అధికారులు శనివారం ఉదయం 10గంటలకు 6గేట్లను ఒక అడుగు ఎత్తి 15వేల క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నట్లు ఎస్ఈ శివకుమార్, ఈఈ నాగభూషణంరావు



తెలిపారు. ఇన్‌ఫ్లో పెరిగితే మరిన్ని గేట్లు ఎత్తుతామని పేర్కొన్నారు. మానేరు పరివాహక ప్రాత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. ప్రాజెక్టు పూర్తి నీటిమట్టం 919ఫీట్లు కాగా ప్రస్తుతం 920అడుగుల వరకు నీరు ఉందని తెలిపారు. 24.034టీఎంసీల సామర్థ్యానికి ప్రస్తుతం 23.171టీఎంసీల నీరు ఉన్నట్లు వెల్లడించారు. ప్రాజెక్టులోకి మోయతుమ్మెద వాగు ద్వారా 8,221క్యూసెక్కులు, మధ్యమానేరు జలాశయం ద్వారా 4,046క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తున్నట్లు వివరించారు. గేట్ల ద్వారా 11,820క్యూసెక్కులు, కాకతీయ కాలువ ద్వారా 3వేల క్యూసెక్కులు మొత్తం 15,129క్యూసెక్కులు దిగువకు వెళ్తున్నట్లు తెలిపారు. కాగా నెల రోజుల తర్వాత జలాశయం గేట్లు తెరుచుకోవడం, రెండో శనివారం సెలవు కావడంతో మానీటి సవ్వడిని చూసేందుకు నగరవాసులు భారీగా తరలివచ్చారు. మానేరు వంతెనతోపాటు తీగల వంతెన, మానేరు జలాశయం కట్టపై తెల్లటి నురగలా పారుతున్న నీటిని చూస్తూ ఎంజాయ్ చేశారు. వాతావరణం కూడా ప్రశాంతంగా ఉండడంతో వారాంతాన్ని ఎంజాయ్ చేశారు.

# ప్రశాంతంగా ముగిసిన కోర్టు సబార్డినేట్ పరీక్షలు

**రామగిరి-ప్రభాతవార్త:** సెంటీనరీ కాలనీ మంథని జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం జరిగిన కోర్టు సబార్డినేట్ పరీక్షలు ప్రశాతంగా జరిగింది. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని సెంటీనరీ కాలనీలో గల మంథని జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో తెలంగాణ హైకోర్టు ఆధ్వర్యంలో నిర్వహించిన కోర్టు సబార్డినేట్ పోస్టుల పరీక్షలు ప్రశాతంగా జరిగింది. కాగా ఈ పరీక్షల నిర్వహణను పెద్దపల్లి జిల్లా జడ్జి నాగరాజు, సబ్ జడ్జి రాజ్‌కుమార్‌లు పరిశీలించారు. కాగా ఈ పరీక్షలకు ఉదయం మొత్తం 70 మందికి గాను 43 మంది అభ్యర్థులు హాజరైనట్లు, అదే విధంగా మధ్యాహ్నం 140 మందికి గాను 94 మంది హాజరైనారని, కాగా వారిని ముందుగానే క్షుణ్ణంగా తనిఖీ చేసి పరీక్షా రాయడానికి అనుమతి ఇచ్చినట్లు కళాశాల వైస్ ప్రిన్స్‌పాల్ చెరుకు శ్రీధర్ రెడ్డి తెలిపారు. అదే విధంగా ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా రామగిరి ఎస్సై కటికె రవి ప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారని తెలిపారు.



# రెండవ రోజు విజయవంతంగా కొనసాగిన సమ్మె

**- యాజమాన్యం బెదిరింపులను లెక్క చేయకుండా సమ్మెలో పాల్గొన్న కార్మికులు**

**- సింగరేణి కాంట్రాక్టు కార్మికుల జెసి నాయకులు**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 1 ఏరియాలో 2వ రోజు శనివారం కాంట్రాక్టు కార్మికుల సమ్మె విజయవంతంగా కొనసాగింది. సిఐటియు ఆఫీస్‌లో సభ నిర్వహించిన అనంతరం ఇఎం కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి జిఎం కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా జెసి నాయకులు మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం చేసిన బెదిరింపులను కార్మికులు ఏ మాత్రం లెక్క చేయకుండా స్వచ్ఛందంగా సమ్మెలోకి వచ్చారని, ఇప్పటికైనా కార్మికులపై యాజమాన్యం కుట్రలు, కుతంత్రాలు మానుకోవాలని అన్నారు. జరుగబోయే అసెంబ్లీ సమావేశాల్లో ముఖ్యమంత్రి జీవో నెంబర్ 22ను గెజిట్ చేసి అమలు చేస్తామని ప్రకటించాలని అన్నారు. లేదంటే స్థానిక ఎమ్మెల్యేలను కార్మికుల్లో తిరగనీయమని హెచ్చరించారు. నిజంగా కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యంకు చిత్తశుద్ధి ఉంటే వెంటనే వేతనాలు పెంచి, సమస్యలను






పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమ్మెకు రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ అభిషేక్ రావు హాజరై తమ పూర్తి మద్దతు తెలిపారు. ధర్నాలో జెసి నాయకులు, కార్మికులు శనిగల శ్రీనివాస్, మడ్డి ఎల్లయ్య, చంద్రశేఖర్, సిహెచ్.ఉపేందర్, బి.లింగయ్య, శ్యాం, సాయి, ఎస్.మధు, మధునమ్మ, లక్ష్మణ్, నూరిబాబు, కొమురయ్య, రామక్రిష్ణ, క్రిష్ణవేణి, వినోద, వసంత, స్వప్న, రాజేశ్వరీ, రాజేష్, రాధిక, మల్లీశ్వరీ, స్వాతిలతోపాటు కార్మికులున్నారు.

**మద్ధతు తెలిపిన సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ:** సింగరేణి కాంట్రాక్టు కార్మికులు చేపడుతున్న సమ్మెకు సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి కె.రాజన్న మద్ధతు ప్రకటించారు. యాజమాన్యం ఇప్పటికైనా తక్షణమే కార్మికుల సనమస్యల పరిష్కారానికి ముందుకు రావాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కార్మిక సంఘాలతోపాటు రాజకీయ పార్టీలు, ఇతర ప్రజా సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళనలు చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు.

# వెళ్ళి రావయ్యా.... బొజ్జ గణపయ్యా





**- ఘనంగా డివిజన్‌లో వినాయక నిమజ్జనోత్సవాలు**

**- ఊరేగింపుతో వెళ్ళి వినాయకుడి నిమజ్జనం**

**మెట్‌పల్లి - ప్రభాతవార్త :** డివిజన్ కేంద్రంతో పాటు డివిజన్‌లోని మెట్‌పల్లి, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం మండలాలతో పాటు ఆయా గ్రామాల్లో శనివారం వినాయక నిమజ్జన ఉత్సవాలు శనివారం ఘనంగా నిర్వహించారు. తొమ్మిది రోజులు అంగరంగ వైభవంగా పట్టణంలోని ఆలయాల్లో, ఆయా సంఘాల ఆధ్వర్యంలో, యూత్‌ల ఆధ్వర్యంలో, వ్యాపార సంస్థల్లో, పాఠశాలల్లో ఏర్పాటు చేసిన మండపాల్లో వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో కొలిచారు. కాగా శనివారం ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ఆదేశాల మేరకు మెట్‌పల్లి మున్సిపల్ కార్యాలయం ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఆధ్యక్షతన మున్సిపల్ కమీషనర్ సమ్మయ్య, వైస్‌చైర్మెన్ బోయినపల్లి చంద్రశేఖర్‌రావుల సమక్షంలో ప్రశాంతంగా వినాయకుడి నిమజ్జనం జరిగింది. కాగా వినాయక మండపాల నిర్వహకులు వినాయకుడిని వాహనాలలోకి ఎక్కించి పట్టణ పురవీధుల గుండా డప్పు చప్పుళ్ళతో, నృత్యాలు



చేస్తూ కోలహాలంగా ఊరేగింపుగా పట్టణ శివారులోని వట్టి వాగు వద్దకు వెళ్ళి "వెళ్ళి రావయ్య...బొజ్జ గణపయ్య...మళ్ళీ రావయ్యా..." అంటూ నిమజ్జనం చేసి సాగనంపారు. కాగా వినాయక నిమజ్జన కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మెట్‌పల్లి పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

**ముస్లింపుర యూత్, మార్వెల్ యూత్‌ల ఆధ్వర్యంలో తాగునీరు పంపిణీ...:** వినాయక నిమజ్జనంను పురష్కరించుకుని పట్టణంలోని ముస్లింపుర యూత్, మార్వెల్ యూత్, జమా మసీద్ కమిటిల ఆధ్వర్యంలో హిందూ సోదరులకై ఏర్పాటు చేసిన మినరల్ వాటర్‌ను శనివారం మెట్‌పల్లి డిఎస్పి రవీంధర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ పట్టణంలో హిందూ ముస్లిం భాయి భాయి లాగా కలిసి మెలిసి ఉండడం అభినందనీయమని తెలిపారు. కులమతాలకు అతీతంగా ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం భిన్నత్వంలో ఏకత్వం చాటి చెబుతుందని తెలిపారు. గణేష్ నిమజ్జనం సందర్భంగా జ్యూస్, మినరల్ వాటర్ పంపిణీ చేస్తున్న ముస్లిం యువతను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సదాకర్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

# ఉద్యమ వీరుడితోనే దేశం అభివృద్ధి

**- కెసిఆర్ దేశ రాజకీయాల్లోకి రావాలి**

**- జిల్లా ఉద్యమకారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు హరి అశోక్ కుమార్**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** దేశాభివృద్ధి కోసం తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ దేశ రాజకీయాల్లోకి రావాలని 1969 తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ కోరారు.జిల్లా కేంద్రంలో శనివారం హరి అశోక్ కుమార్ ఆద్వర్యంలో తెలంగాణ ఉద్యమ కారుల సంఘ ప్రతినిధులు దేశ నాయకత్వం ఉద్యమవీరుడు కెసిఆర్ తోనే సాద్యమవుతుందని ఫ్లెక్సీ ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు.అనంతరం హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ సాధించిన కెసిఆర్ ఆద్వర్యంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ది చెందిన రీతిలోనే దేశాన్ని సైతం నడిపిస్తాడన్నారు.గడచిన 8 ఏండ్లలో దేశంలో కేవలం సంపన్న వర్గాలకే మేలు జరిగిందని,పేద,బడుగు,బలహీన వర్గాలతో పాటు అన్ని వర్గాలకు సమ న్యాయం జరగడానికి కెసిఆర్ జాతీయ రాజకీయల్లోకి రావడం దేశానికి




అత్యవసరమన్నారు.కెసిఆర్ జాతి హితం కోసం మరో ఉద్యమానికి నాయకత్వం వహించాలని,అందుకు మా తెలంగాణ ఉద్యమకారులంతా కెసిఆర్ ఆద్వర్యంలో సన్నద్దంగా ఉంటామని నినాదించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,నాయకులు బొల్లం విజయ్,మానాల కిషన్,వెలుమల ప్రకాష్,రాజగోపాల్ చారి,భీమయ్య,జనార్ధన్,సత్యనారాయణ,పబ్బ శివానందం, ఎండి యాకూబ్, విద్యాసాగర్, పురుషోత్తంరావు, రాజ్‌మోహన్, సైఫోద్దిన్, జిల్లా, డివిజన్, మండలాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాల్లో రాగి లడ్డూల పంపిణీ

**చందుర్తి, ప్రభాతవార్త :**

ఐసిడిఎస్, అంగన్వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో చందుర్తి మండలంలో పోషణ మాసం సందర్భంగా ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు రాగి లడూ ్డలను పంపిణీ కార్య క్రమాన్ని శనివారం నిర్వహి ంచారు. మండ లంలోని నర్సిం గాపూర్ గ్రామంలో ఎంపీపీ బైరగోని లావణ్య రమేష్, రాగి లడ్డూల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.



అలాగే చందుర్తి మండల కేంద్రంలో సింగిల్విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నిర్మలాదేవి, ఐకెపి ఏపీఎం రజిత, గ్రామ సర్పంచ్ సిరికొండ ప్రేమలత శ్రీనివాస్, లడ్డూల పంపిణీ నిర్వహించారు. మల్యాల గ్రామంలో అంగన్వాడీ కేంద్రాల్లో ఎంపీడీవో రవీందర్, సర్పంచ్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో రాగి లడ్డూలను పంపిణీ చేశారు. అలాగే రామన్నపేట గ్రామంలో సర్పంచ్ దుమ్ము అంజయ్య, కట్టలింగంపేట గ్రామంలో సర్పంచ్ ఏనుగుల జమున శ్రీనివాస్, బండపల్లి గ్రామంలో సర్పంచ్ న్యాత విజయ జార్జి, మర్రిగడ్డ గ్రామంలో ఎంపిటిసి దారం కావ్యశ్రీ బాల్‌రెడ్డి లడ్డూల పంపిణీ చేపట్టారు. తిమ్మాపూర్ గ్రామంలో సర్పంచి అట్టపల్లి రమ్య, కిష్టంపేట గ్రామంలో సర్పంచి అంబిరి కల్పన అలాగే మిగతా గ్రామాల కూడా ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు రాగి లడ్డూలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలు గర్భిణీలందరికి పోషకాలు ఎక్కువ ఉండే చిరుధాన్యాలను ఎక్కువగా ఆహారంలో తీసుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న రాగిలడ్డూలో పోషకాలు సమృద్ధిగా ఉంటాయన్నారు. రాగిలడ్డూలతో రక్తహీనతను నివారించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఉపాధ్యాయులు ఐకెపి సీఏలు, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది పెద్ద ఎత్తున మహిళలు, పిల్లలు పాల్గొన్నారు.

# రిజర్వాయర్ నీటిలో పడి మర్రిగడ్డ వ్యక్తి మృతి

**చందుర్తి, ప్రభాతవార్త :**

చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామానికి చెందిన బొడిగె ఎల్లయ్యగౌడ్(51) అనే వ్యకి ్త చందుర్తి అటవీ ప్రాంతంలో రిజర్వాయర్ బ్యాక్ వాటర్‌లో పడి మృతిచెందాడు. ఎల్లయ్య గత నాలుగు రోజుల నుండి ఇంటి నుండి వెళ్ళిపోయి శనివారం శవమై తేలాడు. రిజర్వాయర్ నీటిలో శవం తేలడంతో ఈ విషయాన్ని అక్కడి రైతులు, పశువుల కాపర్లు కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో ఎల్లయ్య కుటుంబ సభ్యులు సంఘటన స్థలానికి చేరుకొని బోరున రోదించారు. ఎల్లయ్య ఆర్ ్ధక ఇబ్బందులతో పాటు ఇతర సమస్యలతో ఇంటిని వదిలి వెళ్లిపోయినట్లు గ్రామస్తులు తెలిపారు. సంఘటన స్థలాన్ని వేములవాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆది శ్రీనివాస్, చందుర్తి జడ్పిటిసి సభ్యులు నాగం కుమార్, ఎంపీపీ బైరగోని లావణ్య రమేష్, మర్రిగడ్డ గ్రామ సర్పంచి నేతికుంట జలపతి, సింగిల్విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, కోఆప్షన్ సభ్యులు బత్తుల కమలాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇందూరి మధు, ధర్మపురి శ్రీనివాస్, గుర్రం మధు తదితరులు సందర్శించారు. మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని విచారణ కొనసాగిస్తున్నారు. మృతుని భార్య రేణుక, కుమారుడు వినయ్, కూతురు మౌనిక ఉన్నారు. రిజర్వాయర్ నీటిలో ఎల్లయ్య పడి మృతిచెందడం మర్రిగడ్డలో విషాదాన్ని నింపింది.

# ధర్మపురిలో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

**ధర్మపురి, ప్రభాతవార్త :** తెలంగాణ ఉద్యమ సాయుధ పోరాట యోధురాలైన చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలను ధర్మపురి మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ విగ్రహానికి రజక సంఘం నాయకులతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తెలంగాణ ఉద్యమంలో చాకలి ఐలమ్మ పాత్ర గురించి గుర్తుచేసుకుంటూ పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సతె ్మ్మ, వైస్ చైర్మన్ ఇందారపు రామన్న, ఏఎంసి చైర్మన్ అయ్యోరి రాజేష్, రజక సంఘం అధ్యక్షుడు గుండారపు అర్జున్, ఉపాధ్యక్షుడు కనకయ్య, స్థానిక వార్డు కౌన్సిలర్లు రజక సంఘం బాధ్యులు తదితరులు



# అంగన్వాడీ కేంద్రాల ద్వారా పోషకాహార లోపాన్ని తగ్గించడమే ప్రభుత్వ లక్ష్యం

**- చిరుధాన్యాలతో కూడిన పోషక ఆహారం ప్రతి రెండవ శనివారం**

**- అంగన్వాడీ కేంద్రాల ద్వారా మిల్లెట్ ఫుడ్‌కు శ్రీకారం**

*ముస్తాబాద్, ప్రభాతవార్త :*

మండలంలోని అంగన్వాడీ కేంద్రాల ద్వారా ఇంటిల్లిపాదికి పోషకాహార వనరులు చిరుధాన్యాల వైవిధ్య ఆహార తెలంగాణ సంస్కృతిని ప్రజలకు చేరువ చేసి పోషకాహారలోపం లేని జిల్లాగా సిరిసిల్లను తీర్చిదిద్దాలనే సంకల్పంతో మంత్రి కేటీఆర్ సూచనల మేరకు కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశాలతో మిల్లెట్ ఫుడ్ ఫెస్టివల్ పేరిట మండలంలోని యాభైరెండు అంగన్వాడీ కేంద్రాల్లో స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో ప్రారంభించామని మొత్తం 2469 మంది విద్యార్థులకు గాను 2461 మంది విద్యార్థులకు ఈరోజు రాగి లడ్డూలను అందించామని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ పద్మజ తెలిపారు. మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రాలలో కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ గాండ్ల సుమతి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యంపై దృష్టిపెట్టిన ప్రభుత్వం పోషకాహార లోపం లేకుండా చేసేందుకు అంగన్వాడీ ద్వారా ఒకటిన్నర సంవత్సరం నుండి ఐదు సంవత్సరాల వయస్సులోపు పిల్లలకు, గర్భిణీలకు రక్తహీనత తగ్గించే ఉద్దేశ్యంతో చిరుధాన్య వంటకాలైన రాగిలడ్డూ, రాగి దోశ, కొర్ర కిచిడి, మల్టీ గ్రేన్ రొట్టె, సామ పెరుగన్నం, జొన్న ఉప్మా, కొర్ర పకోడీ, మల్లీ మిల్లెట్ మురుకులు, కొర్ర పులిహోర, సామ పాయసం, ఇలా పోషక విలువలు గల పదార్థాలను ప్రతీ రెండవ శనివారం రోజున అంగన్వాడీ సెంటర్లలో అందించి పోషకాహారలోపం లేని జిల్లాగా తీర్చిదిద్దే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. అంతేకాకుండా రైతులను ప్రత్యామ్నాయ పంటల సాగువైపు మళ్లించడానికి కూడా ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు అనురాధ, పద్మ, తులసి, స్రవంతి, విద్యార్థుల తల్లిదండ్రులు, గర్భిణీలు పాల్గొనగా తుర్కపల్లి గ్రామంలో సర్పంచ్ కాషోల్ల పద్మ, చిప్పలపల్లిలో సర్పంచ్ తాడేపు జ్యోతి, చీకోడు గ్రామంలో సర్పంచ్ చెర్లపల్లి రజిత, అంగన్వాడీ కేంద్రాల్లో జరిగిన మిల్లెట్ ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# నిరుద్యోగుల ఉసురు ప్రభుత్వానికి తగులుగుతుంది

**- విష్ణు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి**

**- కుటుంబ సభ్యులను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు**

*తంగళపల్లి, ప్రభాతవార్త :*

తంగళపల్లి మండలంలోని లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన బీటెక్ విద్యార్థి ఆరెపల్లి విష్ణు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకోగా వారి కుటుంబ సభ్యులను జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నాగుల సత్యనారాయణగౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్‌లు శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేటీఆర్ సొంత నియోజకవర్గంలోనే ఇప్పటివరకు ప్రభుత్వ పక్షాన కుటుంబానికి అండగా ఉంటామని అధికారులు, అధికార పార్టీ నాయకులు రాకపోవడం చాలా బాధాకరమన్నారు. నిరుద్యోగుల్లో ఉన్న నిరాశ వల్ల శోకసంద్రంలో కుటుంబాలు మునిగిపోతున్నాయన్నారు. ఆత్మహత్య చేసుకున్న విష్ణు కుటుంబాన్ని ప్రభుత్వం మంత్రి కేటీఆర్ ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వారికి న్యాయం జరిగే వరకు కుటుంబానికి కాంగ్రెస్ నేతలు అండగా ఉంటారని భరోసా కల్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు 50 కేజీల బియ్యం, కూరగాయలు అందజేశారు. వీరివెంట జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి లింగాల భూపతి, తంగళపల్లి పట్టణ అధ్యక్షుడు నేరెళ్ల నర్సింగంగౌడ్, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మునిగెల రాజు, పెద్ద మల్లారెడ్డి, లక్ష్మీరాజంగౌడ్, యూత్ నాయకులు ఆరెపల్లి బాలు, వేల్పుల సాయి, ప్రసాద్, భరత్, పర్శరాం, రాజు తదితరులు ఉన్నారు. .



# మండల రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

**- వృద్ధులకు పండ్లను పంపిణీ చేసిన దుబ్బాక రమేష్**

*తంగళపల్లి, ప్రభాతవార్త :*

తంగళపల్లి మండల రజక సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ 37వ వర్ధంతి వేడుకలను మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఐలమ్మ విగ్రహానికి మండల రజక సంఘం నేతలు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అంతకుముందు మండల రజక సంఘం కార్యాలయం వద్ద ఐలమ్మ ఫ్లెక్సీ చిత్రానికి కూడా రజక సంఘం సభ్యులు నివాళులు అర్పించారు. అనంతరం ఐలమ్మ వర్ధంతి సందర్భంగా రజక సంఘం జిల్లా అధ్యక్షుడు దుబ్బాక రమేష్ ఆధ్వర్యంలో పద్మనగర్‌లో లగిశెట్టి శ్రీనివాస్ వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రజక సంఘం నేతలు మాట్లాడుతూ ఐలమ్మ అడుగు జాడల్లో నడిచి ఆమె ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. ఐలమ్మ గొప్ప పోరాట యోధురాలు, ధీరవనిత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల రజక సంఘం అధ్యక్షులు గంగాధర మహిపాల్, ప్రధాన కార్యదర్శి పొన్నాల పర్శరాం, ఉపాధ్యక్షులు కోయడ రాజు, కోశాధికారి లింగంపల్లి రాజు, మండల రజక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# మండల వ్యాప్తంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

*తంగళపల్లి, ప్రభాతవార్త :*

తంగళపల్లి మండల వ్యాప్తంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలను ప్రజాప్రతినిధులు, నేతలు, రజక సంఘం నాయకులు ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ సిపిఎం పార్టీల ఆధ్వర్యంలో అలాగే మండేపల్లి, గోపాల్‌రావుపల్లి గ్రామాల్లో ఐలమ్మ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమికోసం, భుక్తికోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పు కణిక మన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ అన్నారు. ప్రతిఒక్కరూ ఐలమ్మ స్ఫూర్తిని కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్, సిపిఎం జిల్లా కార్యదర్శి మూషం రమేష్, సర్పంచ్ గణప శివజ్యోతి, ఫ్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్, రెడ్డి సంఘం మండల అధ్యక్షుడు ఏసిరెడ్డి రాంరెడ్డి, ఎంపిటిసి దుర్గాప్రసాద్, రజక సంఘం మండల అధ్యక్షులు గంగాధర మహిపాల్, ఉపసర్పంచ్‌లు ధర్మారెడ్డి, నాగరాజు, నక్క సతీష్‌యాదవ్, గ్రామశాఖ అధ్యక్షుడు నక్క రవి, తెరాస నాయకులు, గణప మదన్‌రెడ్డి, బుస్స లింగం, జిల్లా ప్రధాన కార్యదరి ్శ లింగాల భూపతి, తంగళపల్లి టౌన్ ప్రెసిడెంట్ నేరెళ్ల నర్సింగంగౌడ్, యూత్ జిల్లా ప్రధాన కార్యదర్శి మునిగల రాజు, గుగ్గిళ్ల భరత్‌గౌడ్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు శ్రీరాం సదానందం, సూరం పద్మ, నక్క దేవదాస్, గుండు రమేష్, అన్నల్‌దాస్ గంగాధర్, సామాల కవిత, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడీ కేంద్రాల్లో పోషకాహార పండుగ

**- పలు గ్రామాల్లో పిల్లలకు రాగి లడ్డులను పంపిణీ చేసిన ప్రజాప్రతినిధులు**

*తంగళపల్లి, ప్రభాతవార్త :*

పోషణ్ అభియాన్ పోషణ మాసం, సరైన పోషణ- ఆరోగ్య తెలంగాణ కార్యక్రమంలో భాగంగా తంగళపల్లి మండలంలోని గండిలచ్చపేట రామన్నపల్లె, మండేపల్లి, పాపాయపల్లి, తంగళపల్లి, వేణుగోపాల్‌పూర్ గ్రామాల్లోని అంగన్వాడీ సెంటర్లలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన (మిల్లెట్స్) రాగి లడ్డూలను చిన్నారులకు ప్రజాప్రతినిధులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ పిల్లవానిలో పోషకాహార లోపం ఉండవద్దనే లక్ష్యంతో మిల్లెట్ ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. ప్రతి శనివారం ఈ కార్యక్రమం అంగన్వాడీ సెంటర్‌లో నిర్వహించడం జరుగుతుందని, దీన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు గణప శివజ్యోతి, కాయితి బాలయ్య, నీరటి లక్ష్మి, నక్క రేవతి, ఆత్మకూరి రంగయ్య, అంకారపు అనిత, ఫ్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్, వైస్ ఎంపీపీ జంగిటి అంజయ్య, ఉపసర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు పెద్దూరు తిరుపతి, టిఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు సంజీవ్, తెరాస నాయకులు గణప మదన్‌రెడ్డి, నక్క రవి, నీరటి బాబు, బుస్స లింగం, అంకారపు రవీందర్, బండి జగన్, కందుకూరు రామాగౌడ్, లక్ష్మారెడ్డి, నులుగొండ శ్రీనివాస్, అంగన్వాడీ టీచరు ్లు, వారు ్డ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# కొత్తపల్లి నారాయణ ఆధ్వర్యంలో చిట్యాల ఐలమ్మ 37వ వర్ధంతి వేడుకలు

**- తొలి భూపోరాటానికి నాంది పలికిన వీరమాత : ఢీటి నర్సింలు**

**- సామాజిక ఆధునిక పణామానికి నాంది పలికిన ధైర్యశాలి : దీటి యాదగిరి**

*ముస్తాబాద్, ప్రభాతవార్త :*



మండల కేంద్రంలోని నూతన బస్టాండ్ ప్రాంతంలో చిట్యాల ఐలమ్మ 37వ వర్ధంతి వేడుకలు రజక సంఘం మండల అధ్యక్షుడు కొత్తపల్లి నారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ చిట్యాల ఐలమ్మ అగ్ర కులాల సాంస్కృతికి చరమగీతం పాడిన వారిలో ఐలమ్మ ఒకరని నిర్భయంగా ముందుండి పోరాడిందన్నారు. సామాజిక, ఆధునిక పరిణామానికి నాంది పలికి తన మాటలను తూటాలుగా మలుచుకొని పెత్తందారీ వ్యవస్థకు ఎదురునిలిచి తొలి పోరాటానికి తెరలేపిన వీరవనిత చాకలి ఐలమ్మ అని అన్నారు. ఈ కార్యక్రమంలో సుద్దాల దేవయ్య, బాలయ్య, శ్రీనివాస్, సురేష్, మల్లయ్య, బాలచంద్రం, సింగారపు సత్తయ్యతో పాటు మండలంలోని వివిధ గ్రామాల రజక కులస్తులు, బీసీ ఎస్సీ, మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

# ముస్తాబాద్ పట్టణ మున్నూరుకాపు సంఘం-I అధ్యక్షుడి ఎన్నిక

*ముస్తాబాద్, ప్రభాతవార్త :*

ముస్తాబాద్ పట్టణంలోని మున్నూరుకాపు సంఘం-1 అధ్యక్షులుగా శీలం సుధాకర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకొని నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ అధ్యక్షుడిగా సంఘంకు సేవచేసే అవకాశం కల్పించినందుకు సంఘం సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. అందరి సహకారంతో సంఘం అభివృద్ధి కొరకు

# తెలంగాణ పౌరుషాన్ని బావి తరాలకు తెలిపిన ధీర వనిత చాకలి ఐలమ్మ

## -- చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

మల్యాల, ప్రభాత వార్త:
తెలంగాణ పౌరుషాన్ని భావితరాలకు అందించిన ధీర వనిత చాకలి ఐలమ్మ అని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. శనివారం మల్యాల మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ 37వ వర్ధంతి సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. సాయుధ పోరాట యోధురులైన చాకలి ఐలమ్మ తెలంగాణ ఆత్మగౌరవ పోరాట నినాదంతో భావితరాలకు స్ఫూర్తి నిలిపిందని, ఆమె వర్ధంతిని ప్రభుత్వం అధికారంగా నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రామ్ మోహన్ రావు, సర్పంచుల ఫోరం అధ్యక్షులు మిట్టపల్లి సుదర్శన్, మార్కెట్ కమిటి ఛైర్మన్ నరేందర్ రెడ్డి, టిఆర్ఎస్ అధ్యక్షులు జనగాం శ్రీనివాస్, సింగిల్ విండో ఛైర్మన్లు రామ్ లింగారెడ్డి, మధుసూదన్ రావు, కొండగట్టు డైరెక్టర్లు జున్ను సురేందర్, కొంక నర్సయ్య, రజక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గౌరపల్లి లక్ష్మణ్, రాజమల్లు శైలేష్, నర్సయ్య, టిఆర్ఎస్ నాయకులు అల్లూరి రాజేశ్వర్ రెడ్డి, జెజ్జంకి చిన్న దుర్గయ్య, కాటిపల్లి శ్రీనివాస్, ఆగంతం వంశీధర్, మునుగూరి రాకేష్, రంజీత్ పాల్గొన్నారు

**మండల బిజెపి ఆధ్వర్యంలో....**
మండల బిజెపి అధ్యక్షులు నేరెళ్ళ శ్రవణ్, జిల్లా ఉపాధ్యక్షులు బింగి వేణు ఆధ్వర్యంలో ఐలమ్మ వర్ధంతి సందర్భంగా పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. నాయకులు నూలుగొండ సురేష్, బొబ్బిలి వెంకటస్వామి, రాజశేఖర్ నక్క అనిల్, ఎంపిటిసి సంఘని రవి, కెల్లెటి రమేష్, కుక్కల మధు, సతీష్, బొడిగ సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# రైతు భీమాతో చనిపోయిన రైతు కుటుంబాలకు ఆర్ధిక భరోసా

## -- చొప్పదండి ఎమ్మెల్యే రవిశంకర్

మల్యాల, ప్రభాత వార్త:
ఏ కారణం చేతనైనా రైతు చనిపోతే వారికి ప్రభుత్వం రైతు భీమా భరోసా పథకం ద్వారా ఆర్థిక భరోసాను అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం అని చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. శనివారం ఆయన మల్యాల మండలంలోని ఒగులాపూర్ గ్రామంలో మల్లేశం రైతు కుటుంబానికి రూ. 5లక్షల రైతు భీమా ప్రొసిడింగ్ కాపీని స్వయానా ఎమ్మెల్యే వారి ఇంటికి వెళ్ళి అందజేశారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, ప్రభుత్వం అండగా ఉంటుందని పేర్కొన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా సిఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని, రైతులకు పెట్టబడి సాయం ద్వారా ప్రతి రైతులకు పదివేల రూపాయాల రైతుబంధు అందిస్తున్నామని, రైతులు పండించిన పంటను ఊళ్లోనే ప్రభుత్వం కొనుగోలు చేయడంతో పాటు రైతుల కోసం కల్లాలు నిర్మించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రామ్ మోహన్ రావు, సర్పంచుల ఫోరం అధ్యక్షులు మిట్టపల్లి సుదర్శన్, టిఆర్ఎస్ అధ్యక్షులు జనగాం శ్రీనివాస్, ఒబులాపూర్ సర్పంచ్ పొన్నం సరోజ మల్లేశం, మండల కో ఆప్షన్ సభ్యులు ఆజారుద్దీన్, మల్యాల దేవయ్యతో పాటు టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



# ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

శంకరపట్నం, ప్రభాత వార్త:
తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ స్ఫూర్తితో యువత, మహిళలు ముందుకు సాగాలని శంకరపట్నం వైస్ ఎంపిపి పులికోట రమష్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలను రజక సంఘం మండల అధ్యక్షులు తాడిచెర్ల తిరుపతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై వైసిపి, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు, రజక సంఘం మండల, గ్రామాల నాయకులు, వీరనారి చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైసిపి రమేష్ మాట్లాడుతూ... భూమి కోసం భుక్తి కోసం, చాకలి కులంలో పుట్టిన వీరనారి తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీర వనిత చాకలి ఐలమ్మ పోరాట ఫలితంగానే తెలంగాణలో భూ సంస్కరణలు జరిగాయని గుర్తు చేశారు. ఐలమ్మను ఆదర్శంగా తీసుకుని యువతి,యువకులు, మహిళలు ముందుకు సాగి ఐలమ్మ పోరాట పటిమను అవలంభించుకొని, ఆదర్శంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షులు గజ్జలి హనుమంతు, టిఆర్ఎస్ నాయకులు బొజ్జ కొటిలింగం, మండల అధ్యక్షులు తాడిచర్ల తిరుపతి, నియోజకవర్గం ఇంచార్జీ నాంపల్లి శంకరయ్య, ఐలమ్మ విగ్రహ ఉత్సవ కమిటి ఛైర్మన్ కల్లెపల్లి క్రాంతి కుమార్, సీనియర్ జర్నలిస్టు ప్రజా సంఘాల నాయకులు కొరిమి వెంకటస్వామి, శంకరపట్నం ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు, సీనియర్ జర్నలిస్ట్ దండు సమ్మయ్య, రజకసంఘం నాయకులు రాసమల్ల శ్రీనివాస్, నేరేళ్ళ సంతోష్ కుమార్, పాండ్రాల శ్రీనివాస్, రాజయ్య, కొమురయ్య, శ్రీనివాస్, మొగిళి, వివిధ గ్రామాల రజక సంఘం



# పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా చూసుకుంటాం

## -- చొప్పదండి ఎమ్మెల్యే రవిశంకర్

మల్యాల, ప్రభాత వార్త:
టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా చూసుకుంటామని చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. శనివారం ఆయన మల్యాల మండలం నూకపల్లి గ్రామంలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన పలువురు యువకులు టిఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... రాష్ట్రంలో సిఎం కేసీఆర్ చేపడుతున్న అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై ఎంతో మంది టిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని, పార్టీ కార్యకర్తలకు, ప్రజలకు అండగా ఉంటామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మల్యాల జడ్పిటిసి కొండపలకల రామ్ మోహన్ రావు, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు మిట్టపల్లి సుదర్శన్, మార్కెట్ కమిటి ఛైర్మన్ కోరండ్ల నరేందర్ రెడ్డి, మండల టిఆర్ఎస్ అధ్యక్షులు జనగాం శ్రీనివాస్, రాంలింగారెడ్డి, మధుసూదన్ రావు, రైతు బంధు అధ్యక్షులు రాజేశ్వర్ రెడ్డి, రాజారం, ఎంపిటిసి మారంపల్లి నరసవ్వ, నాయకులు మారంపల్లి నారాయణ, మార్కెట్ కమిటి డైరెక్టర్ జోగిన్‌పల్లి లక్ష్మి శ్రీనివాస్‌తో పాటు పలువురు సర్పంచులు, ఎంపిటిసిలు నాయకులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే రాక సందర్భంగా నాయకుల ముందస్తు అరెస్టులు

మల్యాల, ప్రభాత వార్త:
మల్యాల మండలంలో నూకపల్లి, ఒబులాపూర్‌లో శనివారం వివిధ కార్యక్రమాలలో పాల్గొనేందుకు చొప్పదండి ఎమ్మెల్యే రవిశంకర్ రాక సందర్భంగా పోలీసులు బిజెపి నాయకులను ముందస్తు అరెస్టు చేశారు. ఎమ్మెల్యేను అడ్డుకుంటారని ముందు జాగ్రత్తగా పోలీసులు వారిని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కి తరలించారు. కాగా ఎమ్మెల్యే పర్యటన ముగిసిన అనంతరం వారిని విడుదల చేశారు. అరెస్టు అయిన వారిలో జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు బింగివేణు, మండల బిజెపి అధ్యక్షులు నేరెళ్ళ కార్యదర్శి, నులుగొండ సురేష్, నాయకులు బొబ్బిలి వెంకటస్వామి, పిల్లి రాజశేఖర్ కుక్కల మధు, కెల్లెటి రమేష్, నక్క అనిల్, సతీష్ పాల్గొన్నారు.



# ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

వీణవంక, ప్రభాత వార్త:
భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు స్వర్గీయ చాకలి ఐలమ్మ 37వ వర్ధంతి వేడుకలు వీణవంక మండల కేంద్రంలో మండల రజక సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రజకులు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం రజక సంఘం అధ్యక్షులు రెడ్డి రాజుల బిక్షపతి మాట్లాడుతూ.... తెలంగాణ ప్రజల తెగువను ప్రపంచానికి చాటి చెప్పిన నిప్పు కనికే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కొమురయ్య, సంపత్, రమేష్, సదానందం, కుమార్, పోచయ్య, సమ్మయ్యలతో పాటు పాల్గొన్నారు.



# రాజ్యసభ సభ్యులు సంతోష్ కుమార్‌ను కలిసిన జడ్పిటిసి

జమ్మికుంట, ప్రభాత వార్త:
రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్‌ను శనివారం జమ్మికుంట జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం మర్యాద పూర్వకంగా కలిశారు. మండల పరిషత్, జిల్లా పరిషత్ ప్రజా ప్రతినిధులకు నిధులు కేటాయించాలని జడ్పిటిసిలు అభివృద్ధిలో భాగస్వామ్యం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట జడ్పిటిసి సభ్యులు డాక్టర్ శ్రీరాం శ్యాం, హుజూర్‌నగర్ జడ్పిటిసి డాక్టర్ కొప్పుల సైదిరెడ్డి కలిసి మండలాల, జిల్లా సమస్యలు వివరించారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు మాట్లాడుతూ... స్థానిక సంస్థల బలోపేతం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక నిధులు కేటాయించాలని వారు గుర్తు చేశారు. ఈ విషయాన్ని తెలంగాణ సిఎం కేసీఆర్ దృష్టికి తీసుకుపోతానని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు వీరేందర్, కొమురయ్య, శరత్, రాజేందర్, వీరన్న, రంజీత్ తదితరులు పాల్గొన్నారు.



# బీఎస్పీ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి

**ఆదిలాబాద్, ప్రభాతవార్త**

చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆదిలాబాద్ బీఎస్పీ నాయకులు ఘన నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా బీఎస్పీ నాయకులు మాట్లాడుతూ ఐలమ్మ స్పూర్తితో బహుజన రాజ్యాధికార సాధిస్తామన్నారు. చాకలి బహుజనులను అధికారంలో భాగస్వాములను చేస్తామని ఆదిలాబాద్ నియోజక వర్గ ఇన్‌చార్జి మిలింద్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు లక్ష్మీకాంత్, నియోజక వర్గ అధ్యక్షుడు రాజ్‌కుమార్, మావల మండల కన్వీనర్ సంతోష్, బోథ్ నియోజక వర్గ ఇన్‌చార్జి చరణ్‌దాస్ పాల్గొన్నారు.



**జైనథ్, ప్రభాతవార్త**

మండల కేంద్రంలో 37వ చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమంలో చాకలి ఐలమ్మ స్పూర్తి పోరాటాన్ని గురించిఈ సమాజం తెలుసుకోవాల్సి న అవసరం ఉందని,భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం 1940తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రజా ఉద్యమాల్లో పోరాడిన తెలంగా వీర వనిత చాకలి ఐలమ్మ అని బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు గడుగు మహేందం అన్నారు. చాకలి ఐలమ్మ పోరాటాన్ని ఆశయాలను స్పూర్తిగా తీసుకొని ఈ సమాజం లోని పేద వర్గాలను బహుజనులన చైతన్యం చేసి రాజ్యాధికాకరం వైపు పయనింజేస్తామన్నారు. రజక సంఘం మండల నాయకులు రాజు మాట్లాడుతూ చాకలి ఐలమ్మ జీవిత చరిత్ర తెలుసుకోవాల్సి న అవసరం ఎంతైనా ఉందన్నారు. ఓబీసీ సంఘం మండల అధ్యక్షుడు పిడుగు స్వామి మాట్లాడుతూ చాకలి ఐలమ్మ తెలంగాణ సాయుధ పోరాటంలో చూపిన పటిమ ఈ సమాజానికి స్పూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు అసెంబ్లీ ఇన్‌చార్జి మిలింద్‌కుమార్, ఆదిలాబాద్ అసెంబ్లీ అధ్యక్షుడు రాజ్‌కుమార్, బోథ్ అసెంబ్లీ ఇన్‌చార్జి చరణ్‌దాస్, జైనథ్ మండల కన్వీనర్ రావుల పోచన్న, బీఎస్పీ నాయకులు సంతోష్, నరేష్, దత్తు, సునీల్, జైనథ్ మండల మైనార్టీ సెల్ నాయకులు సర్పరాజ్, వీఆర్ఏ జేఏసీ నాయకులు దేవన్న, అనిల్, కమలం, సువర్ణ, వెంకన్న, నందు, వెంకటరమణ, పోచన్న పాల్గొన్నారు.





## విద్యార్థికి సన్మానం

**నేరడిగొండ, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని నేరడిగొండ విద్యార్థి కోదాడ జేష్వాల్ ట్రిపుల్ ఐటీల సీటు సాధించారు. ఈసందర్భంగా నేరడిగొండ మండల ఎంపీపీ రాథోడ్ సజన్ జడ్పీటీసీ అనిల్ జాదవ్ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పెంట వెంకటరమణ, ఉప సర్పంచ్ దేవేందర్‌రెడ్డి, వీడీసీ చైర్మన్ రవీందర్‌రెడ్డి, సవర్గం సర్పంచ్, కోదాడ జస్వాల్ తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోండి

**జైనూర్,ప్రభాతవార్త**

ఉట్నూర్‌లోని కేబి కాంప్లెక్స్‌క్‌లో నిరుద్యోగ యువతి యువకులకు స్వయం ఉపాధి శిక్షణ ఇస్తున్నామని, శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ఎస్‌బిఐ గ్రామీణ స్వయం ఉపాధి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి దుర్గం మల్లయ్య పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని ఆశపల్లి సోముగూడ గ్రామంలో నిరుద్యోగ యువతి, యువకులకు స్వయం ఉపాధి శిక్షణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్‌బిఐ గ్రామీణ స్వయం ఉపాధి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో త్వరలో శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీనికై నిరుద్యోగ యువతీ, యువకులు దరఖాస్తులు కేబి కాంప్లెక్స్ అందించాలని సూచించారు. ఏసి మెకానిక్, మొబైల్‌మెకానిక్, హౌజ్‌వైరింగ్ రంగాల్లో స్వయం ఉపాధి శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని, లేదా 8096093085 వాట్సాప్ ద్వారా వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు.



## ఛలో జోడెఘాట్ విజయవంతం చేయాలి

**జైనూర్,ప్రభాతవార్త**

ఆదివాసుల హక్కుల సాధనకు తుడుందెబ్బ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఛలో జోడుఘాట్‌లో పాదయాత్రను విజయవంతం చేయాలని తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యాక్షుడు మెస్రం మొతిరాం పిలుపునిచ్చారు. ఈ మేరకు మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయం ముందు సంఘం సభ్యులు, నాయకులతో కలిసి కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిర్యాణి మండలం గుండాల నుండి ఈనెల 12 నుండి ఛలో జోడెఘాట్ పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పాదయాత్రలో అధిక సంఖ్యలో యువకులు, ఆదివాసి మేధావులు, సంఘాల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యాక్షుడు గెడాం గోపిచంద్, నాయకులు కబీర్‌దాస్, సర్పంచ్ మడావి భీంరావు, నాయకులు పెందూర్ అర్జున్, తదితరులు ఉన్నారు.



## వీఆర్‌ఏల వినూత్న నిరసన

**లక్ష్మణచందా, ప్రభాతవార్త**

లక్ష్మణచందా మండలంలోని వీఆర్‌ఏలు వినూత్న నిరసన చేపట్టారు. వీరనారి చాకలి ఐలమ్మ 37వ వర్ధంతి సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ 37వ వర్ధంతి సందర్భంగా వీఆర్‌ఏలు వినతిపత్రాన్ని చాకలి ఐలమ్మ విగ్రహానికి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వీఆర్‌ఏల మండల అధ్యక్షులు దినాకర్, ఉపాధ్యాక్షులు భూమన్న, రాజేశ్వర్, జమాల్, రాజు, పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.



# ఆదిలాబాద్ వార్త

## బోథ్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే పర్యటన..

**నేరడిగొండ, ప్రభాతవార్త**

బోథ్ నియోజకవర్గంలో ఆదివారం ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు పర్యటించారు. ఉదయం 9గంటలకు తాంసి మండలంలోని మత్తడి వాగు ప్రాజెక్టులో చేప పిల్లల విడుదల కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం 11గంటలకు ఆదిలాబాద్‌ల గిరిజన డిగ్రీ కళాశాల బోథ్‌లో స్వచ్ఛ గురకులం కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం 2గంటలకు నేరడిగొండ మండలంలోని లఖంపూర్ ఆశ్రమ పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొంటారు. 3గంటలకు నేరడిగొండ మండలంలోని వాంకిడిలో ఆయుష్ షెడ్‌కు భూమి పూజ కార్యక్రమం ఉంటుందని తెలిపారు.



## ఘనంగా జడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు

**ఆదిలాబాద్, ప్రభాతవార్త**

తలమడుగు మండల జడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు నాయకులు అధికారులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జన్మదిన వేడుకలను మండలంలోని సాయిలింగి వృద్ధాశ్రమంలో ఘనంగా అక్కడున్న పెద్దవాళ్లతో వృద్ధులతో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. అనంతరం వృద్ధాశ్రమంలో ఉన్న జనాలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పుట్టిన రోజు సందర్భంగా ఇలా వృద్ధులతో జరుపుకోవడం నాకెంతగానో సంతోషంగా ఉందని, అన్నదాన కార్యమ్రమంలో ఆశీర్వాదాలు కూడా నాపై ఎల్లవేళలా ఉంటాయని జడ్పీటీసీ అన్నారు. అన్నదానమే ఒక మహా పుణ్య ధనం అని అన్నారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ రాజేశ్వర్, ఎస్సీ సెల్ అధ్యక్షులు అశోక్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు రఫీక్, వెంకట్ యాదవ్, పొచ్చన, రమేశ్‌రెడ్డి ఝరి సర్పంచ్ రఘు, మాదవ్, రాకేష్, సత్యనారాయణ, దివాకర్, ప్రశాంత్, నవీన్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులను పరిశీలించిన ఎంపీపీ

**నేరడిగొండ, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని కొత్తగా మురికి కాల్వలు నిర్మాణం, సీసీ రోడ్లు నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. శనివారం సీసీ రోడ్డు పనులను ఎంపీపీ రాథోడ్ సజన్, జడ్పీటీసీ అనిల్ జాదవ్ పర్యవేక్షించారు. అంతేకాకుండా గుంతలు పడ్డ రోడ్లను మరమ్మతులు చేయించాలని స్థానిక సర్పంచ వెంకటరమణ ఆదేశాలు ఇచ్చారు జడ్పీటీసీ అనిల్ జాదవ్. ఈకార్యక్రమంలో విలేజ్ కమిటీ చైర్మన్ రవీందర్‌రెడ్డి, ఉప సర్పంచ దేవేందర్ రెడ్డి పాల్గొన్నారు.







# సంక్షేమ రంగంలో దేశంలోనే తెలంగాణ అగ్రగామి

**- ముధోల్ ఎమ్మెల్యే జి.విఠల్‌రెడ్డి**

ముధోల్,ప్రభాతవార్త

సంక్షేమ రంగంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అగ్రగామిగా ఉందని ముధోల్ ఎమ్మెల్యే జి.విఠల్‌రెడ్డి అన్నారు. ముధోల్ మండలంలోని తరోడ రైతు వేదిక క్లస్టర్ పరిధిలోని చించాల, వెంకటాపూర్ గ్రామాలకు చెందిన లబ్దిదారులకు నూతనంగా మంజూరైన ఆసరా పెన్షన్ కార్డులను స్థానిక సర్పంచ్ శ్వేతా రవి కిరణ్‌గౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ముధోల్ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమన్నారు. వితంతువులు, వృద్ధులు, దివ్యాంగులు ఆత్మగౌరవంతో బతికేందుకు పెన్షన్ ఇస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో ప్రజారంజక పాలక సాగుతోందని సీఎం కేసిఆర్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిఇచ పోతున్నారన్నారు. గ్రామాల్లో వివిధ రకాల అభివృద్ధి పనులకు ప్రభుత్వం విధులు కేటాయిస్తుందని వెల్లడించారు. వ్యవసాయ రంగాన్ని సైతం ప్రభుత్వం బలోపేతం చేస్తుందని వివరించారు. రైతు బంధు,రైతు భీమా వంటి పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందని తెలిపారు. వ్యవసాయానికి 24 గంటల పాటు ఉచిత విద్యుత్ ప్రభుత్వం అందిస్తుందన్నారు. సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు పరిష్కరించడ మే ధ్యేయంగా ముందుకు వెళ్తానమని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సురేషబాబు, ముధోల్ ఎంపిపి అయేషా అఫ్రోజ్‌ఖాన్, వైస్ ఎంపిపి లావణ్య రవీందర్ రెడ్డి, ఎంపిపి గంగాధర్, తరోడా సర్పంచ్ శ్వేతరవి కిరణ్ గౌడ్, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు రామ్ రెడ్డి, పిఏసిఎస్ మాజీ చైర్మన్ సురేందర్‌రెడ్డి, సర్పంచ్‌లు సాయినాథ్, సంగీతమరిబా, రాజేందర్ రెడ్డి, విజేష్, నాయకులు కన్నెల రవి, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణపయ్యల శోభాయాత్ర



లక్ష్మణచందా,ప్రభాతవార్త

మండలంలోని పీచర గ్రామంలో గణనాథుల వద్ద కొబ్బరికాయ కొట్టి గణపయ్య శోభాయత్రను పీచర గ్రామ సర్పంచ్ బుర్రి లత భూమేష్, ఎంపిటిసి తిప్పని రాజేశ్వర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా శక్తి శ్రద్ధలతో ఆ స్వామి వారి శోభాయాత్రలో పీచర గ్రామస్థులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అంబేద్కర్ యూత్ , ముదిరాజ్, గల్లీ యూత్ ఆధ్వర్యంలో శోభయాత్ర జరగనుంది. గల్లీ యూత్ గణనాథుని వద్ద ఎంపిటిసి రాజేశ్వర్ కొబ్బరి కాయ కొట్టి శోభాయాత్రను ప్రారంభించారు. బస్టాండ్ గణపతి వద్ద యూత్ సభ్యులు అన్నదాన సత్రాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బుర్రి లత భూమేష్, ఎంపిటిసి తిప్పని రాజేశ్వర్, నాయకులు లక్ష్మన్న, భూమన్న, భూమేష్, ప్రశాంత్, రవి, బుర్రి మహేష్, బుర్రి రఘు, మురళి, సాయి, గోపి, గంగన్న, బొర్రన్న, వెంకటరమణ, మూగ రమేష్, మూగ చందు, రజనికాంత్, నైతిక వర్దన్, తదితరులు పాల్గొన్నారు.

# ఆసరా పెన్షన్ కార్డులు అందజేత

పెంబి,ప్రభాతవార్త

అలసి పోయిన పేదల జీవితాలకు ముఖ్యమంత్రి కేసిఆర్ ఆసరా పెన్షన్ కొండంత అండగా ఉందని ఎమ్మెల్యే రేఖ శ్యామ్ నాయక్ అన్నారు. పెంబి మండలంలోని పలు గ్రామాలలో పర్యటించి లబ్దిదారులకు మంజూరైన పెన్షన్ గుర్తింపు కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద, మధ్య తరగతి వృద్ధులకు చేదోడుగా నిలిచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పుప్పాల శంకర్, తెరాస మండల అధ్యక్షుడు సల్ల నరేందర్‌రెడ్డి, మహిళా అధ్యక్షురాలు గోదూరి సరోజ, వైస్ ఎంపిపి గంగారెడ్డి, సర్పంచ్‌లు పూర్ణచందర్‌గౌడ్, విలాస్,ఎంపిటిసి రామారావు,కోఆప్షన్ మెంబర్ మితిన్, నాయకులు గాండ్ల శంకర్, సొన్న రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

**చాకలి ఐలమ్మకు నివాళులు...**

చాకలి ఐలమ్మ పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని ఎమ్మెల్యే రేఖా నాయక్ అన్నారు. పెంబి మండల కేంద్రంలోని గిరిజన ప్రాథమిక పాఠశాలలో సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా చిన్నారులతో కలిసి చాకలి ఐలమ్మ చిత్రపటానికి నివాళురల్పించారు. అనంతరం చిన్నారులతో కలిసి పాఠశాల ఆవరణలో మొక్కను నాటారు. వారి వెంట నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.





# నిర్మల్ వార్త



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే

## సీఎం సహాయనిధి చెక్కు అందజేత

ముధోల్,ప్రభాతవార్త

ముధోల్ మండలంలోని తరోడ గ్రామానికి చెందిన జర్నలిస్టు మల్లెపూల ఓమేష్ కూతురు వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం సహాయ నిధి నుండి రూ. 42 వేలు మంజూరైన చెక్కును ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి వనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విఠల్‌రెడ్డికి, ముధోల్ ప్రెస్‌క్లబ్ షఫి ఉల్లాఖాన్, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ రాష్ట్ర కమిటి సభ్యులు మహేందర్‌గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. సహకరించిన ఎంపిపి ఆయేషా అఫ్రక్షజ్ ఖాన్, మండల పరిషత్ ఉపాధ్యాక్షులు లావణ్య రవీందర్‌రెడ్డి, మాజి పిఏసీఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు రాంరెడ్డి, తరోడ సర్పంచ్ స్వేత రవికిరణ్‌గౌడ్, ఎంపిపి బండారి గంగాధర్, మండల నాయులకు ధన్యవాదాలు తెలిపారు.



ఆర్థిక సహాయం అందజేస్తున్న మాలీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లెండుంగు శ్యామ్‌రావు

## పిడుగుపడి మృతిచెందిన కుటుంబానికి ఆర్థిక సహాయం

కౌటాల,ప్రభాతవార్త

కౌటాల మండలంలోని కనికి గ్రామానికి చెందిన మందాడె తానుబాయి అనే మహిళ మూడు రోజుల క్రితం పిడుగుపాటుతో మృతిచెందింది. ఈ విషయం తెలుసుకున్న మాలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లెండుగురె శ్యామ్‌రావు కనికి గ్రామానికి వెళ్లి శనివారం కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబ సభ్యులకు రూ. 5500 ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాలీ కులస్థులు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా, విద్య,ఉద్యోగ, ఉపాధి రంగాల్లో వెనుకబడి ఉన్నారని అన్నారు. మాలీలను ఎస్టీ జాబితాలో చేర్చుటకు ఉద్యమాలు చేస్తున్నప్పటికి పట్టించుకున్న దాఖలాలు లేవని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదె వసంత్‌రావు, మాజీ ఎంపిపి నికోడె గంగారాం, జిల్లా ప్రధాన కార్యదర్శి గౌత్రె గోపాల్, డివిజన్ అధ్యక్షుడు లెండుగురె శంకర్, జిల్లా ఉపాధ్యాక్షుడు ఆదె నాందేవ్, కౌటాల మండల యూత్ ఉపాధ్యాక్షుడు లెండుగురె శంకర్, చటారి శంకర్, మందాడే భీంరావు, జైరామ్, మాలీ సంఘం నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా గణేష్ నిమజ్జనం



**ఆసిఫాబాద్, ప్రభాతవార్త**

గణేష్ నిమజ్జనం జిల్లా కేంద్రంలో కన్నుల పండుగగా జరిగింది. శనివారం జిల్లా కేంద్రంలోని పలు గణేష్ మండళ్ల నిర్వాహకులుక జై బోలే గణేష్ మహరాజ్‌కి జై...గణపతి బప్పా మోరియా... తండలయ్యా... ఉండ్రలయ్యా అంటూ... మాపై దయ ఉంచవచ్చ స్వామి అంటు భక్త జనం పులకించి పోయింది. వినాయక మండపాల్లో నవరాత్రులు పూజలందుకున్న గణనాథులను నిమజ్జనం చేశారు. పట్టణంలోని సాయిని వాడలో వెలిసిన శివసాయి గణేష్ మడలి ఉత్సవ కమిటి ప్రతినిధులు సాయంత్రం ఐదు గంటల నుండి పట్టణంలోని పలు ప్రాంతాల్లో మహిళల కోలాటాల మధ్య ఊరేగింపుగా తీసుకెళ్లారు. నిమజ్జనానికి వెళ్లే విగ్రహాలకు ప్రజలు స్వాగతం పలికారు. నిమజ్జనం చేసే వాగు వద్ద గజ ఈతగాళ్లను సిద్ధం చేశారు. నిమజ్జనం సందర్భంగా ఎలాంటి సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు బందోబస్తు చేపట్టారు.





కోలాటమాడుతున్న మహిళలు, నృత్యాలు చేస్తున్న చిన్నారులు

# ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే

**కాగజ్‌నగర్, ప్రభాతవార్త**

ప్రజల సంక్షేమమ ప్రభుత్వ ధ్యేయమని సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అన్నారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్దిదారులకు మంజూరైన కళ్యాణలక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసిఆర్ ప్రవేశ పెట్టిన పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని, దేశంలో ఎక్కడ లేని అభివృద్ధి , సంక్షేమ పథకాలను తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న ఘనత సీఎం కేసిఆర్‌దేనని అన్నారు. కాగజ్‌నగర్ పట్టణ, మండలానికి చెందిన 59 మంది కళ్యాణలక్ష్మి లబ్దిదారులకు అందించారు. అదే విధంగా సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పి వైస్ ఛైర్మన్ కోనేరు కృష్ణారావు, కాగజ్‌నగర్ తహసీల్దార్ ప్రమోద్‌కుమార్, టీఆర్ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, లబ్దిదారులు, తదితరులు పాల్గొన్నారు.





కళ్యాణలక్ష్మి చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యేకోనేరు కోనప్ప, చెక్కులు అందజేస్తున్న జడ్పి వైస్ ఛైర్మన్ కోనేరు కృష్ణారావు

# శుద్ధ జలంతో రోగాలతో దూరంగా ఉండవచ్చు

**- జడ్పి ఛైర్‌పర్సన్ కోవలక్ష్మి - ఐటిడిఏ పీఓతో కలిసి ఆర్వో ప్లాంట్ ప్రారంభం**

**జైనూర్, ప్రభాతవార్త**

శుద్ధ జలం సేవిస్తుండటంతో సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ఉండవచ్చని జడ్పి ఛైర్‌పర్సన్ కోవలక్ష్మి, ఐఈడిఏ పీవో వరుణ్‌రెడ్డిలు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఐకేపి, బాలవికాస్ స్వచ్ఛంద సంస్థ అనుసందానంతో ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శుద్ధికరణ చేయబడిన నీటితో సీజనల్ వ్యాధుల బారి పడకుండా ఉండవచ్చున, శుద్ధ జలం ఆరోగ్యానికి ఎంతో మేలని చెప్పారు. మండల మహిళ సమాఖ్య సభ్యులు సమైక్యంగా ప్లాంటు ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ప్లాంట్ మంచిగ నడిపిస్తు స్థానికులకు శుద్ధి జలం అందించాలని, మండల మహిళ సమాఖ్య సభ్యులు ఆర్థికంగా ఎదగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పద్మశ్ర కనక రాజు, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ కనక యాదవ్‌రావు, రాష్ట్ర హజ్‌కమిటి సభ్యుడు ఇంతియాజ్‌లాల, జడ్పి కోప్షన్ సభ్యుడు సయ్యద్ అబుతాలిబ్, మార్కెట్ కమిటి ఛైర్మన్ ఆత్రం భగవంత్‌రావు, ఎంపిపి కుమ్ర తిరుమల, వైస్ ఎంపిపి చిర్లె లక్ష్మణ్, మండల కోఆప్షన్ షభ్యుడు ఫెరోజ్‌ఖాన్, సహకార సంఘం ఛైర్మన్ కొడప హన్నుపటేల్, సర్పంచ్‌లు పార్వతి లక్ష్మణ్, శ్యాంరావు, ప్రతిభ, భీంరావు, ఏపిఎం సుజాత, నాయకులు జాడి రవీందర్, తదితరులు ఉన్నారు.



## కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త





# ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి

**ముధోల్, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన ముధోల్‌లో రజక సంఘం ఆధ్వరనంయలో శనివారం చాకలి చిట్యాల ఐలమ్మ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ వెంకటపూర్ రాజేందర్ నాయకులతో కలిసి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ పేద కుటుంబంలో పుట్టి తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొని దొరలకు వ్యతిరేకంగా పోరాటాలు చేసిన వీర వనితని కొనియాడారు. యువకులు చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిలు దేవోజి భూమేష్, సరళ శ్రీనివాస్ గౌడ్, నాయకులు రోళ్ల రమేష్, సోమేష్ పటేల్, రజక సంఘం నాయకులు నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థిని కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకుడు రావి శ్రీనివాస్

**కాగజ్‌నగర్‌రూరల్, ప్రభాతవార్త**

కాగజ్‌నగర్ పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఇటీవల మృతిచెందిన మండలంలోని అంకుసాపూర్ గ్రామానికి చెందిన విద్యార్థిని ఐశ్వర్య కుటుంబ సభ్యులను శనివారం సిర్పూర్ నియోకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు రావిశ్రీనివాస్ పరామర్శించి సంతాపం తెలిపారు. అనంతరం కుటుంబ సభ్యులకు రూ. 5 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట రాస్పెల్లి ఎంపిటిసి వార్ల తిరుపతి, వల్లకొండ ఎంపిటిసి చునార్కర్ మహేష్, అంకుసాపూర్ మాజీ ఎంపిటిసి లక్ష్మణ్, సీనియర్ నాయకులు ఎలమంచిలి జగన్, నాయకులు బాపురావు, తదితరులు ఉన్నారు.

# భక్తి శ్రద్ధలతో, శాంతియుతంగా నిమజ్జనం చేపట్టాలి

**జైనూర్, ప్రభాతవార్త**

ప్రజలు భక్తి శద్దలతో, శాంతియుతంగా గణేష్ నిమజ్జనం చేపట్టాలని జడ్పిఛైర్‌పర్సన్ కోవలక్ష్మి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో సార్వజనిక్ గణనాథుడికి మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవరాత్రి ఉత్సవ పూజలు అందుకున్న గణనాథుడి సర్వ భక్తి సమారస్వంతో నిమజ్జనం చేయాలన్నారు. దీనికి పోలీసులు అన్ని విధాలుగా సహకరిస్తారన్నారు. సార్వజనిక్ మండలం వద్ద చేపట్టిన లక్కి డ్రాను జడ్పిఛైర్‌పర్సన్ చేతులు మీదుగా ప్రారంభించారు. గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పద్మ శ్రీ కనక రాజు, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ కనయ యాదవ్‌రావు, రాష్ట్ర హజ్‌కమిటి సభ్యుడు ఇంతియాజ్‌లాల, జడ్పి కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ అబుతాలిబ్, మార్కెట్ కమిటి ఛైర్మన్ ఆత్రం భగవంత్‌రావు, ఎంపిపి కుమ్ర తిరుమల, వైస్‌ఎంపిపి చిర్లె లక్ష్మణ్, మండల కోఆప్షన్ సభ్యుడు ఫెరోజ్‌ఖాన్, సహకార సంఘం ఛైర్మన్ కొడప హన్నుపటేల్, సర్పంచ్‌లు పార్వతి లక్ష్మణ్, శ్యాంరావు, ప్రతిభ, భీంరావు, ఏపిఎం సుజాత, నాయకులు జాడ ఇరవీందర్, ధరం సింగ్, తదితరులు ఉన్నారు.

## అధికారులకు చెందిన క్వార్టర్ల కేటాయింపులో అధికారులకు ప్రాధాన్యత ఇవ్వాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి అధికారులకు చెందిన క్వార్టర్ల కేటాయింపులో అధికారులకే ప్రాధాన్యత ఇవ్వాలని ఆర్జీ 1 ఏరియా జిఎం కల్వల నారాయణకు సిఎంఓఎఐ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో శనివారం వినతి పత్రాన్ని సమర్పినంచారు. అధికారులకు చెందిన క్వార్టర్ల కేటాయింపులో అధికారులకే ప్రాధాన్యత ఇవ్వాలని, గేటెడ్ కమ్యూనిటీ కాలనీలలోని సౌకర్యాలను ఉపయోగించుకునే విషయాలలో కూడా అధికారులు, వారి కుటుంబ సభ్యులు పడుతున్న ఇబ్బందుల దృష్ట్యా సింగరేణేతరులకు గేటెడ్ కమ్యూనిటీ కాలనీలో కాకుండా, ఇతర క్వార్టర్స్ కేటాయించాలని ఈ వినతి ద్వారా కోరారు. వినతి అందించిన వారిలో సిఎంఓఎఐ ప్రెసిడెంట్ పోనగోటి శ్రీనివాస్, ఎస్ఓటూజిఎం ఎం.రాంమోహన్, డిజిఎం పర్సనల్ సిహెచ్.లక్ష్మినారాయణ, ఎజిఎం ఫైనాన్స్ రామక్రిష్ణ, డిజిఎం సివిల్ నవీన్, డిజిఎం ఏరియా వర్క్‌షాప్ మదన్ మోహన్, ఆడిట్ అధికారి రాజం, సర్వే అధికారి పి.ప్రభాకర్; ఎస్టేట్ మెనేజర్ బాలసుబ్రహ్మణ్యం, సీనియర్ సెక్యూరిటీ అధికారి వీరారెడ్డి, పర్చేస్ అధికారి శ్రీనివాస్, ఎస్ఈఈ అండ్ ఎం దాసరి శ్రీనివాస్, ఇతర అధికారులున్నారు.

## మహాంకాళి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే

గోదావరిఖని, ప్రభాతవార్త.



మహారాష్ట్ర రాష్ట్రంలోని చంద్రపూర్ మహాంకాళి అమ్మవారిని శనివారం రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. రామగుండం నియోజక వర్గంలోని ప్రజలంతా సుబిక్షంగా ఉండాలని సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని అమ్మవారిని ఎమ్మెల్యే వేడుకున్నారు. రామగుండం నియోజక వర్గ ప్రజలకు మరింత సేవ చేసే శక్తిని ఇవ్వాలని అమ్మవారిని వేడుకున్నారు.

## ఎంసీఏ పరీక్షలు ప్రారంభం

ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:



కేయూ పరిధిలోని ఎంసీఎ నాల్గవ సెమిస్టర్ పరీక్షల తీరుతెన్నులను పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి పర్యవేక్షించారు. కేయూ పరిధిలో మొత్తం మూడు పరీక్షా కేంద్రాలు ఉన్నట్లు వాటిలోక్యాంపస్ లోని కంప్యూటర్ సైన్స్ డిపార్ట్‌మెంట్, యూనివర్శిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ, యూనివర్శిటి లా కాలేజీ ఉన్నాయి అని మొత ం 293మంది విద్యార్థులు పరీక్ష నమోదు చేసుకున్నట్లు తెలిపారు. ఆచార్య మల్లారెడ్డితోపాటు విభాగ అధిపతి డాక్టర్ డి.రమేష్, డాక్టర్ రమ ఉన్నారు.

## ఆర్ట్స్ కళాశాలలో చాకలి ఐలమ్మ వర్ధంతి

ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:

నిజాం నిరంకుశ పాలన కాలంలో తెలంగాణలో భూస్వామ్య వర్గానికి వ్యతి రేకంగా పోరాడిన ధీరవనిత చాకలి ఐలమ్మ 37వ వర్ధంతిని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య బన్న ఐలయ్య ఐలమ్మ చిత్రపటానికి పూల మాలవేసి నివాళు లర్పించారు. ఈసందర్భంగా ఆయనమాట్లాడుతూ విస్నూరు జమిందారు, భూస్వామి రామచంద్రారెడ్డికి వ్యతిరేకంగా పోరాడిన వీరవనితల చాకలి ఐలమ్మ చరిత్రకెక్కారు. అన్యాయానికి వ్యతిరేకంగా ఉద్యమించడంలో చాకలిఐలమ్మను నేటి యువతరం ఆదర్శంగా తీసుకోవాలని ఆయన అన్నారు. కళాశాలవైస్ ప్రిన్సిపల్ ఆచార్య హనుమంతు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ వీరనారి చాకలి అయిలమ్మ

### - గోదావరిఖనిలో చాకలి అయిలమ్మ వర్ధంతి

గోదావరిఖని, ప్రభాతవార్త.



తెలంగాణ వీరనారి చాకలి అయిలమ్మ అని, ఆమె పోరాట స్ఫూర్తిని కొనసాగించాలని పలువురు వక్తలు అన్నారు. చాకలి అయిలమ్మ 37వ వర్ధంతిని గోదావరిఖనిలో శనివారం నిర్వహించారు. తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి, రామగుండం కార్పొరేషన్ కళామండలి అధ్యక్షులు జాలిగాపు రాజు ఆధ్వర్యంలో లేబర్ కోర్టు చౌరస్తా వద్ద నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హాజరైన తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర నాయకులు, రాష్ట్ర కళా మండల అధ్యక్షులు ఎజ్జ రాజయ్య, రాష్ట్ర కన్వీనర్ ముక్కెర శ్రీనివాస్ చాకలి అయిలమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పినంచారు. కార్యక్రమంలో మడికొండ ఓదెక్క, రావుల అశోక్, కోడిపుంజుల మధు, పైడిపల్లి నర్సింగ్, గుడికందుల మహేష్, పున్నం మంజూల తదితరులున్నారు. అదేవిధంగా సిపిఎం పార్టీ ఈస్ట్, వెస్ట్ ఏరియాల కమిటీల ఆధ్వర్యంలో గోదావరిఖని పార్టీ కార్యాలయంలో వర్ధంతి సభను నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా కార్యదర్శి వై.యాకయ్య హాజరై అయిలమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్య క్రమంలో వేల్పుల కుమారస్వామి, ఎ.మహేశ్వరీ, ఎం.సారయ్య, సిహెచ్.ఉపేందర్, లింగయ్య, శ్యాం, రామ్ తదితరులున్నారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ రజక సంఘం ఆధ్వర్యంలో పైడిపల్లి తిరుపతి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా గోదావరి ఖని పట్టణ రజక సంఘం అధ్యక్షుడు పైడిపల్లి తిరుపతి అయిలమ్మ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో మామిడి సతీష్, కార్పొరేటర్ కలువల శిరీష సంజీవ్, జె.సతీష్, ఇజ్జగిరి కొమురక్క, వెదురు కొండయ్య, పైడి రాజయ్య, వైనాల సతీష్, నస్పూర్ శంకర్, పైడిపల్లి సంజీవ్, మామిడి మహేందర్, పైడి సంతోష్, పూసాల సంపత్, పైడిపల్లి సంపత్, కొలిపాక శ్రీధర్, పాండు రాజుల రవి, చలికాని సతీష్ తదితరులున్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

తిమ్మాపూర్,ప్రభాతవార్త :

తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ 37వ వర్ధంతి వేడుకలను రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తిమ్మాపూర్ మండలం మన్నెపల్లి గ్రామంలో సానగొండ నర్సింహ స్వామి అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మేడి అంజయ్య, ఉప సర్పంచ్ పొన్నం అనిల్‌గౌడ్, వార్డు మెంబర్స్ తూముల శ్రీనివాస్ నాయి, నార్ల అశోక్, నాయకులు రావుల శ్రీనివాస్‌గౌడ్, నాంపల్లి అంజయ్య,గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, బినాపెల్లి శ్రీనివాస్ ముదిరాజ్, సానగొండ కనకయ్య, అల్వాల కనక రాజేశం, సానగొండ సమ్మయ్య, గుంటి శ్రీనివాస్, గంగిపల్లి అంజయ్య, సానగొండ సధి, గంగిపల్లి లచ్చయ్య, గ్రామ ప్రజలు, తదితరులు అందరూ పాల్గొని పూలమాలలువేసి నివాళులర్పించడం జరిగింది.

## దేశ ప్రజల ఆత్మగౌరవం కాపాడేదుకే

# రాహుల్ పాదయాత్ర

శాయంపేట, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:



రాహుల్ పాదయాత్ర విజయవంతం కావాలని పత్తిపాక లోని శ్రీ సంజీవ ఆంజనేయస్వామి వారి దేవాలయంలో భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి గండ్రసత్యనారాయణ ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం శాయంపేట అంబేద్కర్ సెంటర్ వరకు సాగినపాదయాత్ర దేశ ప్రజల ఆత్మగౌరవం కాపాడేందుకే రాహుల్‌గాంధీ భారత్ జోడో పాదయాత్ర చేపట్టినట్లు తెలిపారు. శనివారం కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలోపత్తిపాక గ్రామం నుంచి శాయంపేట మండలకేంద్రం వరకు పాదయాత్ర సాగింది. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్‌జోడో పాదయాత్ర చారిత్రక పాదయాత్రగా చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రావడం తథ్యమన్నారు. పాదయాత్రలో వైనాల కుమారస్వామి, చిందమ్‌రవి, నిమ్మల రమేష్, దుబాసికృష్ణమూర్తి,కుక్కల భిక్షపతి, మారపెల్లి బుజ్జన్న, హైదర్, వైద్యుల వెంకట్‌రెడ్డి, గజ్జిఐలయ్య, నరేష్‌రెడ్డి, పోతుకృష్ణమూర్తి, కుమారస్వామి, శ్రీను, రఫీ, రవిపాల్, రాజు, కటయ్య,సతీష్, చిరంజీవి, శంకర ,నాగరాజు, మార్కండేయ, విష్ణు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి సర్పంచ్ ఆర్థిక సహాయం

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండల కేంద్రానికి చెందిన దాసారపు మధునయ్య (64) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, సమాచారం అందుకున్న గ్రామ సర్పంచ్ నీల కుమార్ శనివారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి 3వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఆయన వెంట దాసారపు లింగయ్య, దాసారపు చైతన్య, క్రాంతి తదితరులు ఉన్నారు.

## ఐలమ్మ 37వ వర్ధంతి


కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడినా తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ 37వ వర్ధంతిని రజక సంఘ సభ్యులు నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని జోగిన్‌పల్లి,కల్లూర్,పైడిమడుగు,మాదాపూర్ గ్రామాల్లో చాకలి ఐలమ్మ విగ్రహనికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ వీరనారి చాకలి ఐలమ్మ పోరాటం మరువలేదని నిజాం రజాకారుల గుండేల్లో నిప్పురవ్వగా నిలిచిందని కోనియాడారు. ఈకార్యక్రమంలో సర్పంచుల జిల్లా పోరం అధ్యక్షుడు దారిశెట్టి రాజేష్,సర్పంచు వనతడుపుల అంజయ్య,దుంపల నర్సు రాజ నర్సయ్య, భీమారెడ్డి, ఉప సర్పంచులు రాకేష్, తిరుపతిరెడ్డి,మల్లారెడ్డి,ఎంపీటీసీలు కృష్ణారెడ్డి, లతరమేష్, మాధురి గోపాల్,వార్డు సభ్యులు,రజక సంఘ సభ్యులు,రజక రాయల్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు మహిళ మృతి

శాయంపేట, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:



మండలకేంద్రంలోని పెద్దకొడెపాక గ్రామంలో ఉరుములు మెరుపులు, పిడుగులతో భారీ వర్షం పడింది. పిడుగుపాటుకు పెద్దకొడెపాకకు చెందిన మహిళ మృతిచెందింది. ఉదయం కారు మబ్బులతో చీకట్లు కమ్ముకున్నాయి. ఉరుములు మెరుపులు, పిడుగులతో భారీ వర్షం కురిసింది. మండలంలోని పెద్దకొడెపాకకు చెందిన చంద రామ(45) అనే మహిళ పొలంపనులకు వెళ్లుతుండగా పిడుగుపడడంతో అక్కడికక్కడే మృతిచెందింది. మృతదేహాన్ని స్థానికసర్పంచ్ అబ్బు ప్రకాష్ సందర్శించారు.

# పోషణమాసం కార్యక్రమంలో మంత్రి కొప్పుల ఈశ్వర్

- గర్భిణీ స్త్రీలకు పండ్లు,స్వీట్లుతో శ్రీమంతాలు



**గొల్లపల్లి,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలోని ముస్కు శ్యామ్ సుందర్ రెడ్డి ఫంక్షన్‌హాల్‌లో స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణమాసం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంక్షేమ శాఖ మంత్రివర్యులు కొప్పుల ఈశ్వర్ హాజరైనారు. ఈ సందర్భంగా 15 మంది గర్భవతులకు చీరలు,జాకెట్ పీసులు, పండ్లు, స్వీట్స్, పసుపు, కుంకుమ, ఆకులు, వక్కలు, గాజులు, పువ్వులు, పల్లీలు, బెల్లం,ఐరన్ టాబ్లెట్స్ మంత్రి చేతుల మీదుగా శ్రీమంతాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రోజు మంచి ఆహారంగా పండ్లు,గుడ్లు తీసుకోవాలని గర్భవతులకు సూచించారు. ప్రభుత్వ హాస్పిటల్‌లో డెలివరీలు కెసిఆర్ కిట్టు గూర్చి గర్భవతులకు అవగాహన కలిగించారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి ఎంపిపి శంకరయ్య, జెడ్పిటిసి జలేందర్,వైస్ ఎంపిపి ఆవుల సత్యం,సర్పంచులు, ఎంపిటిసిలు, ప్రజాప్రతినిధులు, నాయకులు, గర్భవతులు, తల్లులు, ఐసిడిఎస్ సూపర్వైజర్ మమత హెల్త్ సూపర్వైజర్ ద్వారక ఎఎన్ఎం రజిత, అంగన్వాడి టీచర్స్ హరిప్రియ, సరోజన, ఉమాదేవి, జల, రమ, స్వప్న, అనంతలక్ష్మి, విజయ, జమున పాల్గొన్నారు.

# చదువుతోపాటు క్రీడల్లోను తెలంగాణ ప్రగతిని సాధించింది

- రాష్ట్ర ఆవిర్భావం తర్వాతే గురుకులాల అభివృద్ధి
- గురుకులాల్లో అన్ని వసతులు ప్రభుత్వం కల్పించింది
- మంత్రి గంగుల కమలాకర్



**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త:** చదువుతో పాటు క్రీడల్లో ఆసక్తి ఉన్న పిల్లలను ప్రోత్సహిస్తూ అద్భుతమైన ప్రగతిని రాష్ట్ర ప్రభుత్వం సాధించిందని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించిన జ్యోతిరావు పూలే ఉమ్మడి జిల్లా స్థాయి క్రీడా పోటీల ముగింపు కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ కార్యక్రమంలో పాల్గొన్న ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన 13 నియోజక వర్గాలలోని 26 మహాత్మ జ్యోతిబా పూలే విద్యార్థులకు మంత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. పిల్లలకు చదువు చెప్పడం, విద్యా బుద్ధులు నేర్పడం, నాణ్యమైన పౌష్టికాహారం మౌలిక వసతులను కల్పించడం మాత్రమే కాకుండా క్రీడల్లో కూడా విద్యార్థులు రాణించేలా అద్భుత కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టడం జరుగుతుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలోని బీసీ కులాలకు చెందిన వారు పూర్తిగా వారి కుల వృత్తులను నమ్ముకునే బ్రతికే వారని, వారి ఆర్థిక పరిస్థితుల కారణంగా పిల్లలను చదువుకోనివ్వకుండా కులవృత్తులకు తీసుకుపోయేవారని తెలిపారు. ఆష్ట్ర ఆవిర్భావానికి పూర్వం రాష్ట్ర వ్యాప్తంగా 53శాతం బీసీలకు చెందిన 16వేల మంది పిల్లలు మాత్రమే 9 గురుకులాలు విద్యను అందించేవని, కానీ రాష్ట్ర ఆవిర్భావం అనంతరం బీసీలు ఆర్థికంగా, సామాజికంగా, విద్యారంగా ఎదగాలని 281 గురుకులాలను ఏర్పాటుచేసుకొని 1లక్షా 51వేల మంది పిల్లలకు ప్రభుత్వమే ప్రతి ఒక్క విద్యార్థిపై 1లక్షా 25వేల రూపాయలను ఖర్చుచేస్తు ఉచితంగా విద్యను అందిస్తుందని తెలిపారు. విత్తనాలుగా ఉన్న గురుకుల విద్యార్థులు రాబోయే కాలానికి మహావృక్షాలుగా ఎదిగి మీపై కోటి ఆశలు పెట్టుకుని మీ కోసం కష్టపడుతున్న తల్లిదండ్రులు, గురువులు కన్న కలలను నిజం చేయాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల కొరకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ 33జిల్లాలకు గురుకులాలు, కళాశాలలను మంజూరు చేశారని తెలిపారు. గురుకులాల్లోని విద్యార్థుల కొరకు పక్కా భవనాలు, నాణ్యమైన విద్యను అందించడంతో బాటు వేడినీటి స్నానం కోసం గీజర్లను సైతం ఏర్పాటుచేయడం జరుగుతుందని, జిల్లా స్థాయి క్రీడలను, రాబోవు రోజుల్లో రాష్ట్రస్థాయిలో క్రీడలను జరుపుకునేలా కృషి చేస్తానని గంగుల మాటీ ఇచ్చారు. గురుకులాల ద్వారా 5వ తరగతి నుండి 10వ తరగతి వరకు విద్యను అందించే సౌకర్యాన్ని డిగ్రీ వరకు గురుకులాల విద్యను అందించేలా కృషిచేస్తామని తెలిపారు. చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవి శంకర్, మానకొండూర్ శాసన సభ్యులు రసమయి బాలకిషన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అనంతరం విద్యార్థులకు నాణ్యమైన విద్యతో బాటుగా సాంస్కృతి రంగాల్లో కూడా అవకాశాలను కల్పిస్తూ అద్భుతమైన ఫలితాలను సాధించడం జరుగుతుందని తెలిపారు. ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించిన మాలవత్ పూర్ణ కూడా గురుకుల విద్యార్థియే నని తెలియజేశారు. గతంలో రెసిడెన్సీ పాఠశాలల్లో పిల్లలను చేర్పించమని బ్రతిమిలాడే పరిస్థితుల నుండి గురుకులాల్లో సీట్ల కోసం పిల్లల తల్లిదండ్రులు తిరుగుతున్నారని అన్నారు. గెలుపు ఓటములు మనిషి రెండు కాళ్ళలాంటివని, ఒకప్పుడు ఓడిపోయిన వాళ్ళే ఇప్పుడు గొప్ప స్థానాల్లో నిలబడ్డారని తెలిపే పాటను పాడి పిల్లల్లో ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఉత్సాహాన్ని పెంపొందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడాభివృద్ధి శాఖ అధికారి రాజవీర్, బీసీ సంక్షేమ శాఖ అధికారి రాజమనోహర్‌రావు, ఆర్.సి.ఓ గౌతమ్ రెడ్డి, ఉపాధ్యాయులు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు







# రక్షణే కాదు... సేవ అందించడం సైతం పోలీసు బాధ్యత

- పెద్దపల్లి డిసిపి సిహెచ్.రూపేష్



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** రక్షణే కాదు... సేవ అందించడం సైతం పోలీసుల బాధ్యతని పెద్దపల్లి డిసిపి సిహెచ్.రూపేష్ అన్నారు. బేగంపేట్ గ్రామానికి చెందిన తెలంగాణ సాంస్కృతిక సారథి పెద్దపల్లిలో విధులు నిర్వహిస్తున్న వెంకన్న తన కూతురు ఉన్నత చదవుల కోసం ఉత్తర ప్రదేశ్‌కు వెళ్తుండగా వినాయక నిమజ్జనం సందర్భంగా గోదావరిఖని గోదావరి బ్రిడ్జి వద్ద రాత్రి 2.30గంటల సమయంలో ట్రాఫిక్‌లో ఇరుక్కొగా వెంకన్న వినాయక నిమజ్జనం పర్యవేక్షణలో భాగంగా అక్కడే ఉన్న పెద్దపల్లి డిసిపి సిహెచ్.రూపేష్‌కు తమ సిబ్బంది చెప్పడంతో వెంటనే స్పందించి పోలీసు ప్రభుత్వ వాహనంలో వారిని మంచిర్యాల రైల్వే స్టేషన్‌లో సకాలంలో దింపి ఢిల్లీ వెళ్లే సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌లో వెంకన్న కూతురు ఉత్తర ప్రదేశ్ వెళ్లే లాగా సహాయం చేశారు. తమ సమస్య చెప్పగానే వెంటనే స్పందించి వాహన సదుపాయం కల్పించిన డిసిపికి, పోలీసు శాఖ వారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# తెలంగాణ వీరనారి చాకలి అయిలమ్మ

- గోదావరిఖనిలో చాకలి అయిలమ్మ వర్ధంతి



**గోదావరిఖని, ప్రభాతవార్త:** తెలంగాణ వీరనారి చాకలి అయిలమ్మ అని, ఆమె పోరాట స్ఫూర్తిని కొనసాగించాలని పలువురు వక్తలు అన్నారు. చాకలి అయిలమ్మ 37వ వర్ధంతిని గోదావరిఖనిలో శనివారం నిర్వహించారు. తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి, రామగుండం కార్పొరేషన్ కళామండలి అధ్యక్షులు జాలిగాపు రాజు ఆధ్వర్యంలో లేబర్ కోర్టు చౌరస్తా వద్ద నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హాజరైన తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర నాయకులు, రాష్ట్ర కళా మండల అధ్యక్షులు ఎజ్జ రాజయ్య, రాష్ట్ర కన్వీనర్ ముక్కెర శ్రీనివాస్ చాకలి అయిలమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో మడికొండ ఓదెక్క, రావుల అశోక్, కోడిపుంజుల మధు, పైడిపల్లి నర్సింగ్, గుడికందుల మహేష్, పున్నం మంజుల తదితరులున్నారు. అదేవిధంగా సిపిఎం పార్టీ ఈస్ట్, వెస్ట్ ఏరియాల కమిటీల ఆధ్వర్యంలో గోదావరిఖని పార్టీ కార్యాలయంలో వర్ధంతి సభను నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా కార్యదర్శి వై.యాకయ్య హాజరై అయిలమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో వేల్పుల కుమారస్వామి, ఎ.మహేశ్వరి, ఎం.సారయ్య, సిహెచ్.ఉపేందర్, లింగయ్య, శ్యాం, రామ్ తదితరులున్నారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ రజక సంఘం ఆధ్వర్యంలో పైడిపల్లి తిరుపతి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా గోదావరిఖని పట్టణ రజక సంఘం అధ్యక్షుడు పైడిపల్లి తిరుపతి అయిలమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో మామిడి సతీష్, కార్పొరేటర్ కలువల శిరీష సంజీవ్, జె.సతీష్, ఇజ్జగిరి కొమురక్క, వెదురు కొండయ్య, పైడి రాజయ్య, వైనాల సతీష్, నస్పూర్ శంకర్, పైడిపల్లి సంజీవ్, మామిడి మహేందర్, పైడి సంతోష్, పూసాల సంపత్, పైడిపల్లి సంపత్, కొలిపాక శ్రీధర్, పాండు రాజుల రవి, చలికాని సతీష్ తదితరులున్నారు.

### బాలల గణపతి ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో

# ఘనంగా గణపతి నిమజ్జనం

**జమ్మికుంట, ప్రభాత వార్త:** జమ్మికుంట పట్టణంలో గణపతి నిమజ్జనం సందర్భంగా శుక్రవారం రాత్రి హౌసింగ్ బోర్డ్ ఏరియాలోని బాలల గణపతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నిమజ్జన కార్యక్రమంలో భక్తిశ్రద్ధలతో మహిళలు, పిల్లలు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా నృత్యాలు, కోలాటా నృత్యాలు చేసి పట్టణ ప్రజలను అలరించారు. ఈ కార్యక్రమంలో బాలల గణపతి ఉత్సవ కమిటి సభ్యులు భూపతి సంతోష్, రేపూరి సాగర్, నవీన్, జగదీశ్వర్, కిషన్, రాజగోపాల్, రాకేష్, చారి, రాజేష్, రాము, ఉపేందర్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

